నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com




బుధవారం | 6 డిసెంబర్ 2023 | విజయవాడ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50 | సంపుటి 17 | సంచిక 45
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం బహుళ నవమి రా.12.47, ఉత్తర తె.5.09 వర్జ్యం. ఉ.10.34 నుంచి 12.20 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం ఉ.11.35 నుంచి 12.19 వరకు



# సిఎం పీఠంపై రేవంత్‌రెడ్డి

అధికారికంగా ప్రకటించిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్

ఈ నెల 7వ తేదీన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసేందుకు మార్గం సుగమం అయింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని ఎంపిక చేసినట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ మంగళవారం సాయంత్రం అధికారికంగా ప్రకటించారు. అదే విధంగా పార్టీలో అత్యంత సీనియర్ నేతలైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు వంటి సీనియర్లకు సంబంధించిన పదవులపై కాంగ్రెస్ హై కమాండ్ స్పష్టతకు వచ్చింది. దీంతో నెలకొన్న వివాదం సద్దుమణిగింది.

- ఢిల్లీలో ఉన్నత స్థాయిలో అగ్రనేతల భేటీలు
- మంత్రివర్గ కూర్పుపై చర్చ
- సీనియర్లకు కీలక పదవులు
- ముఖ్యమంత్రి పీఠం విషయంలో సీనియర్లను ఒప్పించిన మల్లికార్జున ఖర్గే
- మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శివకుమార్, మాణిక్ రావ్ ఠాక్రేలతో విడివిడిగా భేటీలు
- ఐదేళ్లపాటు సీఎంగా కొనసాగనున్న రేవంత్ రెడ్డి
- కర్ణాటక భయంతో రెండున్నర ఏళ్ల ప్రతిపాదనకు రాహుల్ గాంధీ తిరస్కరణ
- డిసెంబర్ 7న గురువారం ప్రమాణ స్వీకారం!
- తరలిరానున్న రాహుల్ గాంధీ, ప్రియాంక వంటి అగ్రనేతలు

వివరాలు లోపలి పేజీల్లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 'ఇండియా' కూటమి లుకలుకలు

- 'ఇండియా' కూటమి సమావేశం వాయిదా
- మిత్ర పక్షాల్లో అసహనం
- కాంగ్రెస్ ఏకపక్ష నిర్ణయాలపై ఆగ్రహం
- తాము రాలేమన్న అఖిలేష్, మమత
- ఆసక్తి చూపని నితీష్




6 లో

ఇండియా కూటమి భేటీ డిసెంబర్ 6 (బుధవారం) ఉంటుందని ముందుగా ప్రకటించారు. ఈ క్రమంలో సమావేశాన్ని వాయిదా చేస్తూ కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో జరగవలసిన ఇండియా కూటమి సమావేశం వాయిదా పడినట్లు కాంగ్రెస్ తెలిపింది.

## సురక్షిత ప్రాంతాలకు తరలించాలి



2 లో

- విద్యుత్ సరఫరా యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలి
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లాల కలెక్టర్లకు నిధులు విడుదల
- అత్యవసర ఖర్చులకు ప్రతి జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున నిధులు
- ఏపీ సీఎం వైఎస్ జగన్

## అతలాకుతలం

- ప్రకాశం, గుంటూరు, కృష్ణ, వెస్ట్ గోదావరిలో, విశాఖ ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు
- చెరువులను తలపిస్తున్న పంట పొలాలు
- నెల్లూరులో నీట మునిగిన మాగుంట లే అవుట్

తీవ్ర తుపాను మిచాంగ్ బాపట్ల సమీపంలో తీరాన్ని తాకింది. ఈ మేరకు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. మిచాంగ్ తీవ్ర తుఫాన్ బాపట్ల సమీపంలో తీరాన్ని తాకింది. తుఫాను ప్రభావంతో ప్రస్తుతం ప్రకాశం, గుంటూరు, కృష్ణ, వెస్ట్ గోదావరిలో, విశాఖ ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.



2 లో

## అంతా ఇంతే!




మొత్తానికి ఏ చిట్టీలు తీయకుండానే ఇలా కానిచ్చేసాం మేడం

## తుపాను ప్రాంతాల్లో సహాయ చర్యల్లో పాల్గొనండి



బీజేపీ శ్రేణులకు దగ్గుబాటి పురంధేశ్వరి పిలుపు

మిచౌంగ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొనాలని బీజేపీ శ్రేణులకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల, జిల్లా ఆపై స్థాయి నాయకులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహిం చారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను పునరావాస కేంద్రాలకు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలన్నారు.

వివరాలు-2లో

## భోజనం పెట్టలేరా?


- తుఫానుపై ప్రభుత్వ సన్నద్ధతా లేదు... బాధితులకు సాయమూ లేదు
- బాధిత గ్రామాలలో పలువురితో నేరుగా ఫోన్‌లో మాట్లాడిన టీడీపీ అధినేత చంద్రబాబు



2 లో

తుఫాను బాధితు ప్రజలకు తక్షణ అవసరం అయిన ఆహారం, నీళ్లు, షెల్టర్ ఇవ్వడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తుఫానుపై ప్రభుత్వ సన్నద్ధతా లేదు. బాధితులకు సాయమూ లేదు అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## చంద్రయాన్-3పై లేటెస్ట్ అప్‌డేట్ ఇచ్చిన ఇస్రో



6 లో

- అరుదైన ప్రయోగం సక్సెస్
- ప్రొపల్షన్ మాడ్యూల్‌ను చంద్ర కక్ష్య నుంచి భూకక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు ప్రకటన
- అరుదైన ప్రయోగంలో విజయవంతమయ్యామని వెల్లడి

## ప్లకార్డ్‌లు సభలోకి తీసుకురావద్దు

- ఆ పని చేస్తే కఠిన చర్యలు తప్పవు
- సభలో గౌరవం, క్రమశిక్షణ కొనసాగింపు అవసరం
- ఎంపీలకు స్పీకర్ ఓమ్ బిర్లా హెచ్చరిక



6 లో

## స్టాక్ మార్కెట్లకు మళ్లీ లాభాలే



5 లో

- 431 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 168 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- నాలుగున్నర శాతం వరకు లాభపడ్డ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేరు విలువ

సూర్య
విజయవాడ
బుధవారం
6 డిసెంబర్ 2023



# ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇంటి స్థలం



కొవ్వూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలంలో పట్టాల పంపిణీ మహోత్సవంలో రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో చిడిపి గ్రామానికి చెందిన 97 కుటుంబాలకు లంక భూముల పట్టాల పంపిణీ, ఐ.పంగిడి గ్రామానికి చెందిన 32 కుటుంబాలకు ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని హోంమంత్రి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులతో కాసేపు ముచ్చటించారు. దీర్ఘకాలంగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపిన జగనన్న ప్రభుత్వానికి, హోంమంత్రి తానేటి వనితకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలువుతూ తమ సంతోషాన్ని పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ లబ్ధిదారులు వారి మనసులో మాటలను, వారి సంతోషాన్ని వ్యక్తం చేయడం జగనన్న పాలన మీద వారి అభిమానాన్ని తెలియజేసిందన్నారు. జగనన్న ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన వెసులుబాటు వలన ఈ రోజు మొత్తం 129 మందికి లంక భూములు, ఇళ్ల పట్టాల పంపిణీ మహోత్సవాన్ని చేపట్టగలిగామన్నారు. లంక భూముల్లో ఎవరైతే వ్యవసాయం చేసుకుంటున్నారో వారికి సంపూర్ణ హక్కు కల్పించాలని జగనన్న తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని తెలిపారు. చిడిపి గ్రామంలో ఉన్న లంక భూములు గతంలో సొసైటీ పరంగా.. పది, పదిహేను మంది కలిసి ఒక సొసైటీగా ఏర్పడి నామమాత్రపు ఫీజు చెల్లిస్తే ప్రభుత్వం తరఫున లీజుకి ఇచ్చేవాళ్లని గుర్తుచేశారు.

# సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

- విద్యుత్ సరఫరా యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలి
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లాల కలెక్టర్లకు నిధులు విడుదల
- అత్యవసర ఖర్చులకు ప్రతి జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున నిధులు
- ప్రతి జిల్లాకు ప్రత్యేక అధికారుల నియామకం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- తుపాను బాధిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలపై సీఎం సమీక్ష



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : తుపాను బాధిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలపై ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ సీఎస్ జి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ సెక్రటరీ ఇంతియాజ్, సీఎంఓ అధికారులతో సీఎం భేటీ అయ్యారు. తుపాను పరిస్థితులపై ఆయన అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నెల్లూరు కావలి మధ్య సగం ల్యాండ్ ఫాల్, సగం సముద్రంలో తుపాను గమనం ఉందని అధికారులు తెలిపారు. చీరాల బాపట్ల మధ్య పయనించి అక్కడ పూర్తిగా తీరం దాటనుందని ముఖ్యమంత్రికి వివరించారు. తిరుపతి, నెల్లూరు జిల్లాలో తుపాను ప్రభావం ఈ ఉదయం నుంచి క్రమంగా తగ్గుముఖం పడుతోందని తెలిపారు. తిరుపతి, నెల్లూరు జిల్లాలో సహాయ కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రకాశం, గుంటూరు, కృష్ణా తదితర జిల్లాల కలెక్టర్లనూ అప్రమత్తంగా చేశామన్నారు. ఇప్పటివరకూ 211 సహాయ శిబిరాల్లో సుమారు 9500 మంది ఉన్నారని వెల్లడించారు. వారందరికీ మంచి సదుపాయాలు అందించాలని సీఎం ఆదేశించారు.

విద్యుత్ సరఫరా యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలి : సౌకర్యాల కల్పనలో ఎలాంటి పొరపాట్లు రాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. నెల్లూరు, తిరుపతి సహా తుపాను వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో కరెంటు సరఫరా వ్యవస్థను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని సీఎం ఆదేశించారు. మనుషులు, పశువులు మరణించినట్టు సమాచారం అందితే 48 గంటల్లోగా పరిహారం అందించాలని సీఎం ఆదేశించారు. తుపాను తగ్గిన వెంటనే ఎన్యుమరేషన్ కూడా ప్రారంభం కావాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను వాడుకుని రేషన్ పంపిణీ సమర్థవంతంగా చేపట్టాలని అధికారులకు సీఎం నిర్దేశించారు.

సురక్షిత ప్రాంతాలకు తరలించాలి : తుపాను ప్రభావం ఉన్న ప్రాంతాలనుంచి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, 308 శిబిరాల ఏర్పాటుకు గుర్తించామని, అప్పటివరకూ 181 తెరిచామని చెప్తున్నారని, అవసరమైన చోట వెంటనే శిబిరాలను తెరిచి ప్రజలను అక్కడకు తరలించాలని కోరారు. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ టీమ్స్ 5, ఎస్డీఆర్ఎఫ్ టీమ్స్ 5 కూడా ఉన్నాయని, గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ, విలేజ్ క్లినిక్స్, ఆర్బీకేలు కూడా మనకు ఉన్నాయని, ఇది మనకు ఉన్న పటిష్టమైన బలమన్నారు. ఇతర రాష్ట్రాలకు ఇలాంటి వ్యవస్థ లేదని, ఈ యంత్రాంగాన్ని బాగా వినియోగించుకోవాలని, ఈ వ్యవస్థను అత్యంత సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలను రక్షించడంలో, తపాను వల్ల, భారీవర్షాల వల్ల దెబ్బతినే అవకాశాలున్న ప్రాంతాల్లో వీరి సేవలను వినియోగించుకోవాలని, సహాయక శిబిరాల్లో వచ్చే ప్రజలకు మంచి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. మనం ఉంటే ఎలాంటి సదుపాయాలు కోరుకుంటామో, అలాంటి సదుపాయాలు ఉండాలని, మందులు, తాగునీరు, మంచి ఆహారం అందించాలని, కాస్త డబ్బు ఖర్చైనా పర్వాలేదు, సదుపాయాలు విషయంలో ఎలాంటి లోటూ రాకూడదన్నారు.

# తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యల్లో పాల్గొనండి



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : మిచౌంగ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొనాలని బీజేపీ శ్రేణులకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల, జిల్లా ఆపై స్థాయి నాయకులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను పునరావాస కేంద్రాలకు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. తుపాను వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలకు బీజేపీ నేతలు అన్ని విధాలుగా అండగా నిలవాలన్నారు. సహాయక చర్యల్లో బీజేపీ శ్రేణులు విస్తృతంగా పాల్గొనాలన్నారు. ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులతో పాటు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా సహాయ చర్యల్లో పాల్గొనాలని సూచించారు. విపత్తు ప్రభావం వల్ల జరిగే నష్టం అంచనాలను, ఇతర విషయాలు వెంటనే బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తెలియచేయాలని టెలికాన్ఫరెన్స్ లో విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు.

# రాష్ట్రానికి మెయిన్ విలన్ జగన్



అనంతపురం, సూర్య బ్యూరో ప్రతినిధి : మోసగాళ్ళు అంతా చేరి సామాజిక బస్సు యాత్ర చేస్తున్నారని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ నాలుగేళ్ల పాలనలో బలహీన వర్గాలు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. బలహీన వర్గాల మాన, ధనః, ప్రాణాలకు విలువ లేదన్నారు. సినిమాలో విలన్ పాత్రని వైసీపీ మనుషులు పోషిస్తున్నారని విమర్శించారు. ఏపీ రాష్ట్రానికి మెయిన్ విలన్ జగన్ అని అన్నారు. బీసీలను 74 మందిని హతమార్చిన ప్రభుత్వం ఇది అని విరుచుకుపడ్డారు. రిజర్వేషన్‌లను తగ్గించడం, దళిత పథకాలను రద్దు చేసిన ప్రభుత్వం ఇది అంటూ మండిపడ్డారు. దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన ప్రభుత్వం ఇది అని, చంపిన వాళ్ళే సానుభూతి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కుహనా మేధావులు అంత ప్రజల ముందుకు వస్తున్న మేరుగ నాగార్జున లాంటి వాళ్ళు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నలుగురు రెడ్ల చేతిలో రాష్ట్రం ప్రభుత్వం ఉందన్నారు. ఒకరికి ఉద్యోగం కానీ, కాంట్రాక్ట్ రావాలంటే ఎవరో ఒక రెడ్డి చెప్పాలన్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని రెడ్లకు పాదాక్రాంతం చేసిన వీరా మాట్లాడేదని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మంత్రులారా మీకు ఆత్మాభిమానం లేదా? వైసీపీ ది బస్సు యాత్ర కాదు దగాకోరుల దండయాత్ర, దండగమారి యాత్ర. ఈ వైసీపీ నయవంచకులకు బుద్ధి చెప్పండి. రాయదుర్గంలో సామాజిక బస్సు యాత్ర తుస్సుమనడం ఖాయమని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

# తీరాన్ని తాకిన మిచాంగ్

- ప్రకాశం, గుంటూరు, కృష్ణ, వెస్ట్ గోదావరిలో, విశాఖ ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు
- చెరువులను తలపిస్తున్న పంట పొలాలు
- నెల్లూరులో నీట మునిగిన మాగుంట లే అవుట్



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తీవ్ర తుపాను మిచాంగ్ బాపట్ల సమీపంలో తీరాన్ని తాకింది. ఈ మేరకు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. మిచాంగ్ తీవ్ర తుఫాన్ బాపట్ల సమీపంలో తీరాన్ని తాకింది. తుఫాను ప్రభావంతో ప్రస్తుతం ప్రకాశం, గుంటూరు, కృష్ణ, వెస్ట్ గోదావరిలో, విశాఖ ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చెన్నై, నెల్లూరు జిల్లాలో గాలుల తీవ్రత కొంత తగ్గుముఖం పట్టినప్పటికీ వర్షాలు కొనసాగనున్నాయి. తుఫాను ఉత్తర దిశగా నెమ్మదిగా ముందుకు కదులుతోంది. తీరం దాటే సమయంలో గంటకు 90 నుండి 100 కిలోమీటర్లు కొన్నిసార్లు 110 కిలోమీటర్లు గాలులు వీచనున్నాయి. ముంపు ప్రాంతాల్లో సముద్రం కూడా ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని, అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్ళకూడదని హెచ్చరించారు. ఇటు రాయలసీమ, తెలంగాణ జిల్లాల్లో కూడా వర్షాలు ఓ మోస్తారుగా కురుస్తున్నాయి. మరో 24 గంటల పాటు వర్షాలు కొనసాగనున్నాయి. తుపాను తీరం దాటుతున్న నేపథ్యంలో బాపట్ల తీర ప్రాంతంలో భారీ ఈదురుగాలులతో వర్షం కురుస్తోంది. సముద్రంలో అలలు సుమారు 2మీటర్ల మేర ఎగసిపడుతున్నాయి. తుపాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా పలు తీర ప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. వర్షాలు, ఈదురుగాలుల తీవ్రతతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది. నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో నష్టం ఎక్కువగా జరిగింది. రాయలసీమ ప్రాంతంలోని కొన్ని జిల్లాల్లోనూ తుపాను ప్రభావం కనిపించింది. వరి, పొగాకు, పసుపు, అరటి పంటలు దెబ్బతిన్నాయి. ఈదురుగాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి.





కూలిన వృక్షాలు..రహదారులు జలమయం : మిగ్‌జాం తీవ్ర తుపాను ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాను వణికిస్తోంది. ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుండటంతో పలుచోట్ల వృక్షాలు నేలకొరిగాయి. రహదారులన్నీ జలమయమయ్యాయి. ఉండి, భీమవరం, కాళ్ల తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చేతికందిన పంట కల్లాల్లోనే ఉండిపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. కొన్నిచోట్ల కోసిన వరి పంట పొలాల్లోనే మునిగిపోయింది. ముదినేపల్లి, కలిదిండి, పెదపాడు, నూజివీడు, భీమవరం, పాలకొల్లు, పెనుమంట్ర తదితర చోట్ల వరి పంట నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రి వద్ద భారీగా నీరు నిలిచిపోయింది. ఆస్పత్రి లోపల కూడా నీరు చేరడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. పెదవేగి, పెదపాడు, వట్లూరు తదితర ప్రాంతాల్లో రహదారికి అడ్డంగా చెట్లు కూలిపోయాయి. పోలవరం, జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, టి.నరసాపురం తదితర మండలాల్లో వేరుశనగ, పొగాకు, మినుము పంటలు నీట మునిగాయి.

చెరువులను తలపిస్తున్న పంట పొలాలు : మిగ్‌జాం ప్రభావంతో గుంటూరు జిల్లాలోని వేలాది ఎకరాల్లో పంటలు నీటమునిగాయి. ఎటు చూసినా పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. కాకుమాను, కొండపాటూరు, కొమ్మూరు, అప్పాపురం, గార్లపాడు, రేటూరు, బీకే పాలెం, బొడిపాలెంలో పంటలు పూర్తిగా నీటమునిగాయి. కొండపాటూరులోని పోలేరమ్మ గర్భగుడిలోకి వర్షపు నీరు చేరింది. ఆలయ కమిటీ సభ్యులు ఇంజిన్లతో నీటిని బయటకు తోడుతున్నారు. కాకుమాను, అప్పాపురం చాప్టాలపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. మరోవైపు ప్రకాశం జిల్లా కొండపి మండలం చిన్న వెంకన్నపాలెం వద్ద తుపాను ధాటికి భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో కొండపి - టంగుటూరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

# రాజమహేంద్రవరంలో విమాన సర్వీసులు రద్దు



రాజమహేంద్రవరం, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో మిచాంగ్ తుఫాను బీభత్సం సృష్టిస్తోంది. తుఫాను ప్రభావంతో పలు జిల్లాలో ఎడతెరపిలేకుండా వర్షాలు కురిస్తున్నారు. తుఫాను నేపథ్యంలో అనేక విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. రాజమండ్ర విమానాశ్రయం నుంచి విమాన సర్వీసులు తాత్కాలికంగా రద్దయ్యింది. రాజమండ్ర విమానాశ్రయం నుంచి వివిధ రాష్ట్రాలకు వెళ్లే తొమ్మిది విమాన సర్వీసులను అధికారులు తాత్కాలికంగా రద్దు చేశారు. మరోవైపు తుఫాన్ కారణంగా తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో భారీగా వర్షం కురుస్తోంది. దీంతో విద్యాశాఖ అధికారులు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయకపోవటం వల్ల కళ్ళాల్లోనే ధాన్యం రాశులు ఉండిపోయాయి.


# తుపాను నష్టం అపారంగా ఉంది



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీ కోస్తా జిల్లాల్లో మిగ్జామ్ తీవ్ర తుపాను విలయం సృష్టించిన నేపథ్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. తుపాను తీవ్రతపై కేంద్ర విపత్తు సంస్థలు గత వారం రోజుల నుంచే హెచ్చరికలు చేస్తున్నప్పటికీ, ఏపీ ప్రభుత్వం వాటిని పెడచెవిన పెట్టిందని విమర్శించారు. తుపాను హెచ్చరికలపై రాష్ట్ర ప్రభుత్వం కనీస సమీక్ష జరపకపోవడం దారుణమని పేర్కొన్నారు. తుపాను పరిస్థితులపై అప్రమత్తం చేయడం నుంచి సహాయక చర్యలు చేపట్టడం వరకు అన్నింటా ప్రభుత్వం విఫలమైందని లోకేశ్ అన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని తెలిపారు. ఎప్పుడు, ఏ విపత్తు వచ్చినా ఆదుకునేది టీడీపీయేనని, అధికారంలో ఉన్నా లేకున్నా టీడీపీ మానవతాదృక్పథంతో సాయం చేసేదని లోకేశ్ వివరించారు. రాష్ట్రంలో తుపాను నష్టం తీవ్రస్థాయిలో ఉందని, ఈ కష్టకాలంలో ప్రజలకు టీడీపీ శ్రేణులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. బాధితుల్కు ఆహారం, ఇతర్త్రా సాయం అందించాలని సూచించారు.

# తుఫాను బాధితులకు భోజనం పెట్టలేరా?

- తుఫానుపై ప్రభుత్వ సన్నద్ధతా లేదు... బాధితులకు సాయమూ లేదు
- బాధిత గ్రామాలలో పలువురితో నేరుగా ఫోన్‌లో మాట్లాడిన టీడీపీ అధినేత చంద్రబాబు
- కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉండాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు సూచన
- టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తుఫాను బాధితు ప్రజలకు తక్షణ అవసరం అయిన ఆహారం, నీళ్లు, షెల్టర్ ఇవ్వడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తుఫానుపై ప్రభుత్వ సన్నద్ధతా లేదు. బాధితులకు సాయమూ లేదు అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మిచౌంగ్ తుఫాను బాధిత గ్రామాలకు చెందిన కొందరు ప్రజలతో చంద్రబాబు ఫోన్ లో మాట్లాడారు. ప్రభుత్వ సాయంపై ఆరా తీశారు. తమకు కనీసం భోజనం కూడా పెట్టేలేదని...ప్రభుత్వ స్పందన సరిగా లేదని వివిధ ప్రాంతాల్లోని ప్రజలు చంద్రబాబుకు చెప్పారు. తుఫాను ప్రభావంపై దాదాపు 12 వేల మంది పార్టీ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితులపై నాయకులతో మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో ఉన్న నాయకుల ద్వారా పలు గ్రామాల ప్రజలతో మాట్లాడారు. వారి బాగోగులు తెలుసుకున్నారు. ప్రభుత్వం సాయం కోసం ఎదురు చూడకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధిత ప్రజలకు అండగా ఉండాలి అని సూచించారు. వెంటనే భోజనం, తాగునీరు అందేలా చూడాలని నేతలకు చెప్పారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తెలుగు దేశం పార్టీ ప్రజల కోసం పని చేస్తుందని, ఈ కష్ట సమయంలో చేతనైన సాయం ద్వారా ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. ఈ ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నా చేతలు గడప దాటడం లేదని చంద్రబాబు విమర్శించారు. దీనికి క్షేత్ర స్థాయి పరిస్థితులే నిదర్శనం అని మండిపడ్డారు. ఈ స్థాయి విపత్తు అని ముందే తెలిసినా ప్రజలను అలెర్ట్ చేయడంలో విఫలం అయ్యారని, వ్యవస్థల నిర్వీర్యం వల్లనే నేడు ఈ దుస్థితి అన్నారు. హుద్ హుద్, తిత్లీ తుఫాన్ల సమయంలో ప్రత్యేక జీవోలతో సాయం విపత్తుల సమయంలో రైతులను ఆదుకోవడానికి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రత్యేక జీవోలు ఇచ్చి సాయం అందించాం. హుద్ హుద్ సమయంలో జీవో నెంబర్ 9 ద్వారా, తిత్లీ తుఫాన్ సమయంలో జీవో నెంబర్ 14 ద్వారా నష్ట పరిహారం పెంచి రైతులకు అండగా నిలబడ్డాం. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం లెక్కలు వేసుకోకుండా ఉదారంగా వ్యవహరించాలి. తెలుగు దేశం హయాంలో విపత్తుల సమయంలో సాయం పెంచి ఎలా ఇచ్చిందీ, వైసీపీ ప్రభుత్వం ఎలా కోతలు పెట్టిందీ అనే విషయాన్ని నేతలకు చంద్రబాబు వివరించారు. నాటితో పోల్చుకుంటే నేడు పెరిగిన సాగు ఖర్చులు, ఇతర భారాలను దృష్టిలో పెట్టుకుని పరిహారం మరింత పెంచి ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలుగు దేశం పార్టీ నేతలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు.

# అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అని కేంద్రం మరోసారి స్పష్టంగా చెప్పింది

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీ రాజధాని అమరావతేనని, కేంద్రం అభివృద్ధి చేయదలుచుకున్న రాజధానుల మాస్టర్ ప్లాన్ లో అమరావతి పేరు ఉందని నిన్న రాజ్యసభలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహాయమంత్రి కౌశల్ కుమార్ ప్రకటన చేయడం తెలిసిందే. దీనిపై టీడీపీ సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు స్పందించారు. అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అని కేంద్రం మరోమారు స్పష్టంగా చెప్పిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా మీ కళ్లు తెరవండి జగన్ మోహన్ రెడ్డి గారూ అంటూ ఎక్స్ లో వ్యాఖ్యానించారు. హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం కార్యాలయాల మార్పు కుదరదని చెప్పిన తీర్పును గౌరవించకుండా... ఉత్తరాంధ్ర అభివృద్ధి పర్యవేక్షణను కారణంగా చూపుతూ క్యాంపు కార్యాలయాల పేరుతో విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలను తరలించవలసిన అవసరం ఏమొచ్చిందని గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు. చట్టపరంగా సాధ్యం కాదని తేలడంతో దొడ్డిదారి మార్గాలను ఎంచుకున్నారని ఆరోపించారు.

# అధ్యాపకులకు సైతం నిరంతర శిక్షణ

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : విద్యారంగంలో నిరంతరం చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు సైతం తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సి ఉందని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శి, పాఠశాల విద్యా శాఖ కమీషనర్ సురేష్ కుమార్ అన్నారు. నిరంతర శిక్షణ, పునశ్చరణ ద్వారానే సాంకేతిక విద్యా వ్యవస్థలో మంచి ఫలితాలను సాధించగలుగుతామని స్పష్టం చేసారు. విజయవాడ నగర శివారులోని ధనేకుల ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీలో నిర్వహిస్తున్న అటల్ ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమాన్ని పరిశీలించారు. డిసెంబరు 9వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరగనునుండగా అడ్వాన్స్ మెంట్ ఆన్ విఎల్ఎస్ఐ డిజైన్ అండ్ ఫ్యాబ్రికేషన్ ఫ్రమ్ థియరీ టు ప్రాక్టీస్ అనే అంశంపై ఈ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి, కళాశాల విద్యలో నాణ్యతను మెరుగుపరచడానికి, విద్యా సంస్థలు, పరిశ్రమ భాగస్వాములు కావాలన్నారు.

# ఉద్యోగులు ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధ్యం



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : గుంటూరు రెవెన్యూ భవన్ లో డిసెంబర్ 10వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు విజయవాడ జింఖానా గ్రౌండ్స్ లో జరిగే కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర ప్రథమ మహా సభను విజయవంతం చేసేందుకు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వివధ శాఖలలోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నాయకులతో ఏపి జేఏసీ అమరావతి గుంటూరు జిల్లా చైర్మన్ కే.సంగీత రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగులు ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమని, దీని కోసం ప్రతి ఒక్క ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఎలాంటి తారతమ్యాలు లేకుండా కలిసికట్టుగా ఐక్యంగా కదిలి రావాలని పిలువునిచ్చారు. 10వ తేదీన విజయవాడ జింఖానా గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్న సభలో కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తమ ఐకృత చాటాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆప్కోస్ ద్వారా రాష్ట్రంలోని సుమారు లక్ష మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మేలు చేసిందని, ఈ సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ రాష్ట్ర స్థాయి కమిటీని కూడా ఆ రోజు ప్రకటన చేస్తామని, మన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం మన భాధ్యత అని, ప్రధానంగా ఇంకా లక్ష మందికిపైగా కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ఆప్కోస్ లోకి రావాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల్ రామకృష్ణా రెడ్డి , మల్లాది విష్ణు ని కూడా ముఖ్య అతిథులుగా ఆహ్వానించి ఉన్నామని తెలిపారు. అనంతరం రాష్ట్ర సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఏపీ జెఏసి అమరావతి గుంటూరు జిల్లా అధ్యక్షులు కనపర్తి సంగీతరావు, పి.ఏ కిరణ్ కుమార్ జనరల్ సెక్రెటరీ, వెంకటరావు, సెక్రెటరీ ఏపీ ఆర్ ఎస్ ఏ, మల్లేశ్వరరావు, క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు, శ్యాం ప్రసాద్ కాంటాక్ట్ , ఔట్సోర్సింగ్ జిల్లా అధ్యక్షుడు, మధుబాబు జీఎంసి కాంటాక్ట్ , ఔట్సో ఔర్సింగ్ ఎంప్లాయిస్ ఇంజనీరింగ్ వర్క్స్, అధ్యక్షుడు, నీరజ, రాంబాబు జనరల్ సెక్రెటరీ పలనాడు తదితరులు పాల్గొన్నారు.

# డిజిపిని కలిసిన ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ చైర్మన్ దావులూరి తారక ప్రసాద్

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ చైర్మన్ దావులూరి తారక ప్రసాద్ రాష్ట్ర డిజిపి కే.రాజేంద్రనాథ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తారక ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మానవ హక్కులకు భంగం వాటిల్లకుండా ప్రభుత్వ, పోలీసు ఉద్యోగులు బాధ్యతాయుతంగా ఉంచేలా డిజిపి తగు చర్యలు తీసుకోవాలని ఈనెల 10వ తారీఖున మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. డి.జి.పి తారక ప్రసాద్ కి శుభాకాంక్షలు తెలిపారు.

భారత త్రివిధ దళాల్లో ఆర్మీ, నావిక, వైమానిక దళాలు అనబడే అత్యంత ఆధునిక మూడు విభాగాలు దేశ సరిహద్దుల రక్షణలోనే కాకుండా దేశ అంతర్గత అశాంతిని రూపుమాపటంలో కూడా తమ అమూల్య సేవలను, త్యాగాలను పరిచయం చేస్తూనే ఉన్నాయి. ఆర్మీ సైనికులు (సోల్జర్స్), నావీలోని నావికులు (సెయిలర్స్), వైమానికదళంలోని ఏయిర్మెన్ల త్యాగాల పునాదుల మీద దేశ భద్రత ఆధారపడి ఉంటున్నది. అంకిత భావం, క్రమశిక్షణ, దేశభక్తి, నిబద్ధత, విధి నిర్వహణ లాంటి విశిష్ట లక్షణాలు కలిగిన త్రివిధ సాయుధ దళాల సంక్షేమానికి ఉద్దేశించిన దేశ పౌరుల నుంచి విరాళాలు సేకరించడానికి ప్రతి ఏట 07 డిసెంబర్న సాయుధ దళాల పతాక దినోత్సవం పెద్ద ఎత్తున నిర్వహించబడుతున్నది. సాయుధదళాల సేవలను ప్రస్తుతిస్తూ, వారికే కాకుండా వారి కుటుంబాల సంక్షేమానికి ఉదార విరాళాలు అందించే అద్భుత అవకాశం దేశ సామాన్య

**సాయుధ దళాల పతాక దినోత్సవంలో భాగం అవుదాం**

జనానికి ఇవ్వడం జరుగుతున్నది.

07 డిసెంబర్ 1949 నుంచి పాటిస్తున్న సాయుధ దళాల పతాక దినం వేదికగా దేశవ్యాప్తంగా విస్తరించిన పట్టణాలు, మేజర్ గ్రామపంచాయితీల్లోని విద్యార్థినీ విద్యార్థులు చిన్న చిన్న పతాకాలు, స్టాంపులను సాధారణ పౌరులకు పంచుతూ విరాళాలు స్వీకరిస్తారు. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన అమర జవాన్ల కుటుంబాలకు, గాయపడిన సైనికులకు, అమర జవాన్ల పిల్లల భవితకు, భర్తలను కోల్పోయిన వీర నారీమణులకు, మాజీ సైనికుల సంక్షేమాలకు వినియోగపడే నిధికి సహకరించడానికి పతాక దినం సందర్భాన్ని వాడుకుంటారు. దేశ సేవ అనే పవిత్ర కార్యంలో ప్రాణాలర్పించిన త్రివిధ దళాల జవాన్ల అకుంఠిత దేశభక్తిని మది నిండా నింపుకొని పెద్ద ఎత్తున విరాళాలను ఇవ్వాల్సిన కనీస బాధ్యత దేశ పౌరులుగా అందరి మీద ఉన్నది. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ కేంద్రీయ సైనిక్ బోర్డులు, 32 రాష్ట్ర సైనిక బోర్డులు, 392 జిల్లా సైనిక బోర్డుల సహకారంతో దేశ నలుమూలల విరాళాలను సేకరిస్తారు. భరతమాత రక్షణలో ప్రాణ త్యాగం చేయడానికి కూడా సంకోచించని వీర జవాన్ల సంక్షేమానికి ఉదారంగా విరాళాలను స్వచ్ఛందంగా అందించడమే కాకుండా సైని కుల నుంచి ప్రేరణ పొంది త్రివిధ దళాల్లో చేరడం, సైనికుల వీరత్వాన్ని ఆదర్శం గా తీసుకోవడం, వారికి సదా రుణపడి ఉండడం మన కనీస బాధ్యత అని ఎన్నటికీ మరువరాదు. దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు హృాదయపూర్వకంగా చేయూతనిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మేమున్నామనే భావనను కలిగించుట మన కనీస కర్తవ్యం. పతాక దినోత్సవ వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు,జ నాటకాలు, ఉత్సవాలు, వినోద కార్యక్రమాలు, ప్రదర్శనలు లాంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తారు. సాయు ధ దళాల పతాక దినం రోజున స్టిక్కర్లు, స్టాంపులు, పతాకాలు, బ్యాడ్జీలు, వాహన స్టిక్కర్లు లాంటివి స్వీకరిస్తూ విరాళాలను అందజే ద్దాం.వీర జవాన్ల ధైర్యసాహసాలు, పోరాట పటిమ, శత్రువులను మట్టుపెట్టే తెగువలను గుర్తు చేసుకుంటూ పెద్ద మొత్తంలో విరాళాలు అందిద్దాం. దేశభక్తిగల పౌరులమని సగర్వంగా నిరూపిం చుకుందాం. జై జవాన్ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదిద్దాం.

## జ్యోతిష్యాన్ని నమ్మటం ఇకనయినా మానండి

తెలంగాణ కొత్తప్రభుత్వము మూఢనమ్మకాల నిర్మూలన చట్టమేర్పాటు చేయ్యాలి.ప్రపంచములో ఇంతవరకు జ్యోతిష్యం నిజమని , శాస్త్రీయమని ఋజువుకాలేదు .1975 లోనే ప్రపంచములోని వివిధరంగాల శాస్త్రవేత్తలు (175)జ్యోతిష్యం బూటకం , అబద్ధం , ఇంతవరకు అది నిజమని ఋజువు కాలేదు అని ప్రకటించారు. వీరిలో 17 మంది నోబుల్ ప్రైజ్ గ్రహీతలు ఉన్న విష యాన్ని గమనించగలరు.మొన్న తెలంగాణాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు చాలామంది జాతకాలూచెప్పే వాళ్ళు అందరు మరలా కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతాడని , ఒకడైతే ఆరునూరైనా ,నూరుఆరైనా నూటికి 120 శాతం కెసిఆర్ మరలా ముఖ్యమత్రి అవతాడని చెప్పాడు .

వేణు స్వామి అని ఒక జాతకాలు వ్యక్తి కెసిఆర్ మరలా ముఖ్యమంత్రి కాకపోతే నెను జాతకాలు చెప్పడం మానేస్తాను అని చెప్పాడు .మరి ఆయనకీ ఏమాత్రం నీతి నిజాయితీ ఉన్నా , ఇక జాతకాలు చెప్పను అని ప్రకటిస్తే బాగుంటుంది అంతేకాదు ఇంకొక అఘోరా కూడా కెసిఆర్ గెలుస్తాడని , ఇక్కడ జగన్ గెలుస్తాడని, మూడోసారికూడా గెలిస్తాడని చెప్పాడు.చూడాలి ...ఆయన చెప్పున దానిలో సగం అబద్ధం అనితేలిపోయింది. ..మిగిలిన సగం త్వరలో చూద్దాం.ఇలాంటిఅన్యాయపు, అబద్ధపుజ్యోతిష్యాన్నికొంతమంథి తమపొట్టకూటి కోసం అమాయక జనాలను మోసంచేస్తున్నారు.ప్రజలుచైతన్యం కావాలి. అసలు జ్యోతిష్యానికి ఏమాత్రం శాస్త్రబద్ధత లేదు .వాళ్ళుచెప్పే నవగ్రహాలలో సూర్యుడు , చంద్రుడు గ్రహాలుకావు.రాహుకేతువులు అసలు ఉనికిలోనే లేవు .మొత్తం భూమిని కేంద్రంగాచేసుకొని , భూమిచుట్టూ తిరుగుతున్నాయన్న ఒక అశాస్త్రీయమైన సిద్ధాంతం వారు ప్రచారం చేస్తున్నారు .1540 ప్రాంతములో కోపర్నికస్ ప్రవేశపెట్టిన సూర్యకేంద్ర సిద్దాంతముతో వారి భూకేంద్రసిద్ధాంతం బద్దలైపోయింది.గ్రహాలకు మానవజీవితాలకు ఏమాత్రము సంభందములేదు అని ఆధునీకవిజ్ఞాన శాస్త్రం చెవుతుంది.అంతేకాదు కెసిఆర్ మరలా ముఖ్యమంత్రికావాలని స్వరూపానందచేత రాజశ్యామలయాగం చేయించాడు. చిన జియ్యరు చేత యాగము చేయించాడు .కొట్లాదిరూపాయల ప్రజాధనం తగలేశాడు.కొట్ల రూపాయల విలువచేసే భూమిని స్వరూపానందకు రూపాయకు ఇచ్చాడు.ఐనా ఓడిపోయాడు. తెలంగాణాలో క్రొత్తగా ఎన్నికైనప్రభుత్వం స్వరూపానందకు రూపాయకు ఇచ్చిన భూమిని వెనక్కుతీసుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి.కొత్తప్రభుత్వము యిలా జాతకాలు చెప్పేవారిని దగ్గరకి రానివ్వకుండా , ప్రభుత్వభూములను దొంగస్వాములకు దారాదత్తం చెయ్యకుండా , మూఢ నమ్మకాలకు దూరంగా , కర్ణాటకలో మాదిరి మూఢ నమ్మకాల నిర్మూలనా చట్టం తెలంగాణాలో ఏర్పాటు చెయ్యాలని అశిద్దాం.

నార్నెవెంకటసుబ్బయ్య .
9290617819

# అత్యంత వివేకాన్ని ప్రదర్శించిన ఓటరు దేవుళ్ళు

**● తమ ఓటు హక్కును వినియోగంతో మరోసారి నిరూపితం ● ఊహించని పరిణామాలతో మూడు రాష్ట్రాలలో చతికిల్లపడ్డ కాంగ్రెస్ ● అనూహ్యంగా దూసుకువచ్చిన రేవంత్ హస్తలాఘవ ప్రదర్శనం ● పథకాలెన్ని ప్రకటించినా గెలుపువాకిటకు చేరని బిఆర్ఎస్ ● మార్పు ' నినాదంతో కాంగ్రెస్ పార్టీ కి పట్టం**



**– బుగ్గన మధుసూదనరెడ్డి**
**9000369660**

ఇటీవల జరిగిన 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు మహాశయులు ఎంతో పరిణతిని, వివేకాన్ని కనబరచి ఎంతో బాధ్యతతో తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు అనే విషయాన్ని ఈ అత్యంత సంచలనాత్మక ఎన్నికల ఫలితాలను బట్టి మరోసారి గూడి,రుజువు అయ్యింది. అయితే అన్ని ఆఫీషియల్ ప్రదాన సర్వేలు ఉహించినట్లుగానే ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటికి చత్తీస్ గడ్ రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగిస్తారనే అంచనా తప్పు అయ్యి ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓటర్ల ను ఆకట్టుకోవడంలో మాత్రం చతికిలపడి నట్లయింది. అన్నింటికి మించి కారణాలు ఏవైనా తెలంగాణ రాష్ట్రంలోని కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ పార్టీకి మాత్రం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ చేతిలో శృాంగభంగం తప్ప లేదు. అయితే తెలంగాణ రాష్ట్రానికి సంబందించిన ఫలితాలను బట్టి చూస్తే బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలన పట్ల తెలంగాణ ప్రజలు కాస్తంత అసంతృాప్తికి లోనయినట్లు ఈ ఫలితాలను బట్టి మనం ఒక అంచనాకు రావొచ్చు. అదేవిధంగా ఈ పదేళ్ల కాలంలో కేసీఆర్ సారథ్యం లోని బిఆర్ఎస్ పార్టీ పాలనలో ప్రవేశపెట్టిన వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుభీమా, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలు లబ్దిదారుల విశేష ఆదరణకు నోచుకున్నప్పటికి అవి ఏవి బిఆర్ఎస్ పార్టీని గెలిపించలేకపోయాయి, గెలుపు వాకిటకు చేర్చలేకపోయాయి.అందుకు ప్రదాన కారణం అహంభావం తో కూడిన కేసీఆర్ పాలన పట్ల, వారి నియంతృాఎత్వ కుటుంబ వ్యవహారశైలి పట్ల తెలంగాణ ప్రజలు చాలా తీవ్ర స్థాయిలో విసుగెత్తిపోయారు అనే దానికి నిదర్శనమే ఈ అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఓటమిపాలు కావడానికి కారణభూతమైంది. అయితే దీంతో పాటు తెలంగాణ ప్రజలు కోరుకున్నదేదో, ఆశించినది ఏదో కేసీఆర్ పాలనలో లోపించి ఉండవచ్చు. అదేవిధంగా ప్రదానంగా ఒక విషయాన్ని ఇక్కడ మనం చర్చించుకోవాలి. అదేమంటే సహజంగా కేసీఆర్ మాటల మాంత్రికుడు, తన వాక్ చాతుర్యం తో తూటాల వంటి ప్రసంగాలతో ప్రజలను ఆకట్టుకునే నైజం స్వతహగా కేసీఆర్ సొంతం. అయితే అందుకు దీటుగా సైకి సై అంటూ,' మార్పు ' అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ తరవున ప్రజల్లోకి దూసుకువచ్చిన రేవంత్ రెడ్డి సైతం మాటల పుట్ట కావడం, కేసీఆర్ మాటల బాణాలకు, విమర్శలకు సరియైన రీతిలో దిమ్మ తిరిగేలా సమాధానం చెప్పే వాగ్దాటి, తెలంగాణ ప్రజలకు సంబందించిన అన్ని అంశాలపై, సమస్యలపై సరియైన అవగాహన ఉండటం, అన్నింటికి మించి అధికార బిఆర్ఎస్ పార్టీ పట్ల తెలంగాణ ప్రజల్లో నెలకొన్న వ్యతిరేఖతను క్యాష్ చేసుకోవడంలో నూటికి నూరుపాళ్ళు విజయం సాధించారు ఈ యంగ్ డైనమిక్ లీడర్ తెలంగాణ రాష్ట్రానికి కాబోయే సీఎం, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సారథి ఈ రేవంత్ రెడ్డి గారు. ఇంకా చెప్పుకుంటూ పోతే మిగతా రాష్ట్రాలు అయిన రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్ గడ్ విషయానికి వస్తే కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే, కాంగ్రెస్ పార్టీలో గొప్ప కర్ష్మా వున్న మహిళా నేత ప్రియాంక గాంధీ వంటి వారు సైతం తమ సర్వశక్తులు వడ్డి, తమ అమ్ముల పొదిలోని అన్ని అస్త్రాలు వినియోగించి, ప్రజలతో పూర్తిగా మమేకం అయ్యి, అధికార పార్టీ తప్పులను ఎండగడుతూ మరీ ఈ మూడు రాష్ట్రాలను జల్లెడ పట్టి ప్రచారం గావించినప్పటికి అవేవి కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు చేర్చలేకపోయాయి అనే మాట సత్య దూరం కాదు. ఇందుకు ప్రదాన కారణం మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్. డి. ఏ పాలన పట్ల, దేశ వ్యాప్తంగా ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల, ఆయన ఇరుగు పొరుగు దేశాలతో నడుపుతున్న ద్వైపాక్షిక సంబంధాల పట్ల, మన భారత దేశ ప్రజల మాన, ప్రాణాల, రక్షణ విషయంలో ఆయన చూపుతున్న ప్రత్యేక శ్రద్ధాశక్తులు, ఆయన అమోఘ నాయకత్వ పటిమ వెరసి బిజెపి పార్టీకి ఈ మూడు రాష్ట్రాల లోని ప్రజలు మరోసారి బ్రహ్మరథం పట్టారు, జై కొట్టారు అనే మాటలో ఎలాంటి అవాస్తవం గొచరించదు.

ఏదిఏమైన 4 రాష్ట్రాల ఓటరు మహాశయులు( దేవుళ్ళు ) మాత్రం తమ ఓటు అనే వజ్రా యుధంతో ఒక స్ఫూర్తిదాయాకమైన, అమూల్యమైన తీర్పు ఇవ్వడంతో పాటు ఓడిన పార్టీల వారికి ఒక దిమ్మ తిరిగే సమాధానం, ఒక గొప్ప గుణపాఠాన్ని ఇచ్చారు అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు. ఏమైనా ఏ పార్టీ వారు అయిన వారు అధికారపార్టీ వారు గాని, ప్రతిపక్షాల పార్టీ వారు గాని ప్రజలు ఆశించిన, వేచి చూసిన జనరంజకమైన, ఆదర్శమైన పాలన అందించ లేకపోతే, వారు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సనస్యల పరిష్కారానికి సత్వరమే నడుం బిగించకపోతే, వాటి పట్ల బొత్తిగా చిత్తశుద్ధి కనబరచకుండా ఉదాసీన వైఖరి అవలంభించితే మాత్రం ఇలాంటి చేదు, చెంపపెట్టు అనుభవాలే ఏ పార్టీ వారికైనా ఎదురవుతాయి అనే కఠోర వాస్తవానికి నిదర్శనమే ఈ 4 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు.ఇంతకు ఇక్కడ నిజమైన హీరోలు మాత్రం ముమ్మాటికీ ఓటరు మహాశయులే ( దేవుళ్ళే ). అందుకే ఓటరు మహానుభావా నీకు శతకోటి వందనాలు! మీకు హ్యాట్సాఫ్ సైతం చెప్పి తీరాల్సిందే మరీ!బొలో భారతమాతాకీ జై, హమారా భారత్ మహాన్! జైహింద్ !

# అప్పుడే కాంగ్రెస్‌లో పదవుల కుమ్ములాట

**● ఉప ముఖ్యమంత్రి అంటూ వ్యక్తుల పేర్లు లీకులు ● రేవంత్‌పై మళ్లీ ఆగ్రహంతో ఉన్న సీనియర్లు ● ఎట్టి పరిస్థితుల్లోనూ రేవంత్ రెడ్డిని సిఎంగా అంగీకరించేది లేదంటూ ప్రకటనలు ● తాము ఎందులో తక్కువని అధిష్టాన దూతలకు నిలదీతలు ● ఫలితాల తదుపరి జాప్యం పార్టీ ప్రతిష్టకు ఇబ్బందికరం**



**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్**
**9849328496.**

కాంగ్రెసులో అప్పుడే ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,కీలక మంత్రిత్వ శాఖల వాటాల కోసం పదవుల కుమ్ములాట మొదలైంది. ఒక వైపు ఎన్నికలు ముగిసి, కాంగ్రెసుకు అనుకూలంగా ఫలితాలు వెలువడుతున్న దశలోనే సోషల్ మీడియాలో రేవంత్ రెడ్డే కాబోయే ముఖ్యమంత్రి అంటూ ప్రచారం మొదలైంది. ఫలితాలు చివరి దశలో ఉండగా రేవంత్ రెడ్డి,మీడియాతో మాట్లాడుతూ ఉండగానే అక్కడ గుమికూడన కాంగ్రేస్ శ్రేణులు,రేవంత్ అభిమానులు సీయం.. సీయం. అంటూ నినాదాలు చేశారు.ఇలా,సోషల్ మీడియాలో రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రిగా,సీతక్క ఉప ముఖ్యమంత్రిగా లీకులు వెలువడటాన్ని కాంగ్రేసులో సీనియర్ నేతలు కలత చెందారు.సీఎంగా రేవంత్ రెడ్డి పైనే అధిష్టానం మొగ్గు చూపుతుందని లీకులు వెలువడుతూన్న దశలో సీనియర్ నేతలు ఒక్కసారిగా కోపానికి వచ్చినట్టే తెలిసింది.

రేవంత్ రెడ్డి కాంగ్రెసులో చేరటాన్ని, పీసీసీ ప్రెసిడెంటుగా నియమించ బడటం .. కాంగ్రెసులో సీనియర్లు లీడర్లు మొదటి నుండి వ్యతిరేకిస్తూనే ఉన్నారు. ఇప్పుడు ఏకంగా కాబోయే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డే అంటూ ప్రచారం జరగడాన్ని వారు జీర్ణించుకోలేక పోతున్నారు. దశాబ్ధాలుగా కాంగ్రెసును నమ్ముకున్న సీనియర్ నేతలు పైగా పలుదశల్లో ఉన్నత పదవులు నిర్వహించిన భట్టి విక్రమార్క,ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనరసింహ,కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, జగ్గారెడ్డి మొదలైన వారు రేవంత్ రెడ్డిని టీడీపీ కోవర్ట అంటూ,చంద్రబాబు ఏజెంట్ అంటూ ఆయనను గతంలో నిందించిన వారే. ఆయన నాయకత్వంలో పనిచేయటానికి తిరస్కరించిన వారే. వివరాల్లోకి వెళితే...సీఎంగా రేవంత్ రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లోనూ తాము అంగీకరించేది లేదని సీనియర్లు,కేంద్ర అధిష్టాన దూతలకు తెగేసి చెప్పినట్లు అనధికార వార్తలు వెలువడుతున్నాయి. రేవంత్ రెడ్డితో పోల్చితే తాము ఎందులో తక్కువ అని అధిష్టాన దూతలను నిగ్గదీసినట్లు సమాచారం వస్తుంది.ఈ అంశంపై సోమవారం హోటల్ 'ఎల్లా'లో జరిగిన సమా వేశంలో నేతల మధ్య వాగ్వావివాదం జరిగినట్టు తెలుస్తుది.ఒక దశలో సీఎంగా రేవంత్ రెడ్డి తప్ప... ఎవరిని ఎంపిక చేసినా తమకు పర్వాలేదని ఉత్తమ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, రాజనర్సింహ, రాజగోపాల్ రెడ్డి స్పష్టం గా చెప్పినట్టు తెలుస్తుంది.

వారు అధిష్టానదూతల దృష్టికి తీసుకువచ్చిన అంశాల్లో ప్రధానంగా... రేవంత్ రెడ్డికి గతంలో ఏమాత్రం పరిపాలన అనుభవం లేదని,ఆయన ఎమ్మెల్యేగా పనిచేశారే గానీ,ఎప్పుడూ ప్రభుత్వ పదవులు నిర్వహించిన పాలనానుభవం లేదనీ,పైగా ఓటుకు నోటు కేసులో ఆయన నిందితుడుగా ఉన్నాడని, ఇది పార్టీ ప్రతిష్టకు ఇబ్బందికరంగా ఉంటుందని వారు తమ అభిప్రాయం సూటిగా అధిష్టాన దూతలకు చెప్పినట్లు తెలుస్తుంది.అలాగే రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార సమయంలో రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతుంది అనడం, ఇతర అంశాలపై కూడా అదుపు లేకుండా మాట్లాడటంపై అధిష్టానానికి ఫిర్యాదు వెళ్లింది.ఇలాంటి వ్యక్తిని సీఎంను చేస్తే ప్రభుత్వానికి,కాంగ్రేసు పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని వారు అధిష్టానానికి చెప్పినట్టుగా తెలుస్తుంది.

అలాగే,సీనియర్ నేత శ్రీధర్ బాబుకు స్పీకర్ పదవి ఇస్తామని ప్రతిపాదించగా ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తుంది.అవసరమైతే ఏ పదవీ లేకుండానే పార్టీకి సేవ చేస్తానని చెప్పినట్టు తెలుస్తుంది. భట్టి విక్రమార్కకూడా స్పీకర్ పదవిని తిరస్కరించినట్టు తెలుస్తుంది.ఎవరికి వారు సీఎం పదవిని లేదా కీలక శాఖలకోసం పట్టుపడుతున్నట్లు తెలుస్తుంది. సీఎం పదవితో పాటు మంత్రి పదవులపై పార్టీ నేతలు వర్గాలుగా విడిపోయినట్టు తెలిసింది. ఎవరికి వారు పదవుల కోసం కేంద్రంలో తమ లాబీలతో పైరవీలు చేస్తున్నట్టు తెలుస్తుంది.

కొందరు నేతలు రేవంత్ రెడ్డిని సపోర్టు చేస్తూ ఉండగా,మరికొంతమంది బట్టి విక్రమార్కని,మరికొందరు ఉత్తమ కుమార్ రెడ్డిని బలపరుస్తున్నట్టు తెలుస్తుంది. ఇందులో నిజమెంత ఉందో గానీ,అధిష్టానికే మరి కొందరు బెదిరింపులకు, బ్లాక్ మెయిలింగ్‌కు దిగుతున్నట్లు సమాచారం ఉంది. ఏం తమాషా చేస్తున్నారా? ఖమ్మంలో, గాంధీభవన్లో టిడిపి జెండాలు ఎగరేస్తు న్నారు? ఇది పార్టీ అనుకుంటున్నారా ఇంకేమైనా అనుకుంటున్నారా మా దగ్గర పదిమంది ఎమ్మెల్యేలు ఉన్నారు ఎక్కువ తక్కువ మాట్లాడితే బయటకు వెళ్ళిపో తామని కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్ బెదిరించినట్టుగా తెలుస్తుంది.

ఈ నేపథ్యంలో, ఒకవేళ,ఇప్పుడు ఏకంగా రేవంత్ ను ముఖ్యమంత్రి గా అధిష్టానం నిర్ణయిస్తే వారు ఆయనకు సహకరిస్తారా? రాష్ట్రంలో పరిపాలన సజావుగా సాగేనా,ఎన్నికలలో ప్రజలకు కాంగ్రేస్ పార్టీ,రాహుల్ గాంధీ వ్యక్తిగతంగా ఇచ్చిన అలవికాని 6 వాగ్దానాలు...ఇతర హామీల నెరవేర్పు జరిగేనా? అని గుడ్డిగా కాంగ్రేసుకు ఓటువేసిన ప్రజలలో సందేహాలు తలెత్తుతున్నాయి. ఓటర్లు తలలు పట్టుకుంటున్నారు. గతంలో కాంగ్రేస్ పాలనలో గల లొసుగుల వల్ల, రాష్ట్ర పాలనలో కేంధ్ర అధిష్టాన మితిమీరిన జోక్యం వల్ల యన్.టీ.ఆర్. నాయకత్వంలో తెలుగు దేశం పార్టీ ఆవిర్భవించింది.చంద్రబాబు పాలన సుధీర్ఘ కాలం ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగింది. కాంగ్రేస్,టీడీపీ వివక్షాపూరిత పాలనా లోపాల వల్లనే తెలంగా రాష్ట్ర ఉద్యమం,ఆతరువాత కేసఆర్ పాలన వచ్చింది. నిజానికి, గత పది సంవత్సరాలలో బీ.ఆర్.యస్.ప్రభుత్వపాలనలో అనేక వినూతన సంక్షేమ పథకాలను తీసుకు వచ్చింది. దాదావు రాష్ట్రంలో ప్రతి ఇంట్లో ప్రభుత్వ పథకాలలో ఏదో రూపంలో లబ్ధిపొందిన వారు లేరంటే అతిశయోక్తి లేదు.24 గంటల విద్యుత్తు,శుభ్రమైన తాగు నీరు,పుష్కలంగా సాగునీరు, సకాలంలో ఎరువులు,రైతుభీమా,మొదలైన సుమారు 300 పథకాలు చాలా వరకు అమలయ్యాయి.క్షేత్ర స్థాయిలో కొన్నింటిలో అమలులో లోపాలు ఉండవచ్చు. అయితే, 10 సంవత్సరాల పాలన తరువాత ప్రజలలో పాలనా వైఫల్యలపై మొఖమెత్తడం సహజం. కాళేశ్వరంపిల్లర్లు ఒరగటం, నిరు ద్యగ సమస్య,ఉద్యోగుల వేతనాలు,డీఏ,ఇతర ప్రయోజనాలలో అసంతృాప్తి, పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షల నిర్వాహణ లోపాలు. ముఖ్యమంత్రి, ఇతర మం త్రులు ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉండరు అన్న విషయం బాగా ప్రచారంలోకి వచ్చింది. ఏదిఏమైనా,పలు ఎన్నికల సర్వేలలో కూడా కేసీఆర్ పై వ్యక్తిగత వ్యతిరేకత వ్యక్తం కాలేదు. ప్రతి పక్షాల నుండి ముఖ్యంగా బీజేపీ నుండి కుటుంబ పాలనగా ముద్ర పడినపప్పటికీ ఐటీ, మున్సిపల్, అర్బన్, పరిశ్రమల శాఖా మంత్రిగా దేశంలో నెంబర్ ఒన్ మంత్రిగా కేటీఆర్ పేరు తెచ్చుకున్నాడు. అలాగే హరీష్ రావు కూడా ఏశాఖ ఇచ్చినా సమర్ధవం తంగా పనిచేశాడు. పార్టీపరంగా వివాద రహితుడిగా, ట్రబుల్ షూటర్ గా పేరు తెచ్చుకున్నాడు.ఇక కవిత పార్లమెంట్‌లో ప్రజా సమస్యలను ధైర్యంగా, హిందీ ,ఇంగ్లీషు లో అనర్ఘళంగా ప్రస్తావించటంలో తన సమర్ధతను నిరూపించుకున్నది.

తెలంగాణ లో అనేక ప్రజాసంక్షేమం తో పాటు ఆర్ధిక అభివృాఎద్ధికి కూడా బాగానే కృాషిచేసింది.అనేక జాతీయ, అంతర్జాతీయ ఇండికేటర్స్ బీ.ఆర్. యస్ పాలనకు కితాబులు ఇచ్చాయి. తెలంగాణ ప్రభుత్వం సాధించిన అభివృాఎద్ధి సంక్షేమలపై దేశ విదేశాల నుండిఅనేక ప్రశంసలు వచ్చాయి.కేసీఆర్ ప్రభుత్వ పొడ గిట్టని బీజేపీ కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి అనేక అవార్డులు రివార్డులు కూడా వచ్చాయి.ఏదిఏమైనా అంతిమంగా ప్రజలు తీర్పే ప్రజాస్వామ్యంలో ముఖ్యం .ఆ తీర్పును అందరూ శిరసావహించవలసిందే.

చూద్దాం... ముఖ్యమంత్రి ఎవరైనా,ఎవరికి మంత్రి పదవులు దక్కినా కాంగ్రేస్ ప్రభుత్వం తన సమస్యలను అధికమించి చక్కని పరి పాలన అంధిస్తుందని, కలతలు, వివాదాలు లేకుండా ఐక్యంగా మంత్రులు ముఖ్యమంత్రికి సహకరించి అవినీతి రహిత సమర్ధ పాలనతో ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను సకాలంలో నెరవేస్తుందని ఆశిద్దాం.

# కొత్త ముఖ్యమంత్రికి ఇబ్బందికర పరిణామం

**● ఇప్పటికి మండలిలో కాంగ్రెస్‌కి ఒకే ఒక్క సభ్యుడు ● మండలిలో బిఆర్ఎస్కు భారీగా ఉన్న సభ్యులు ● గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీలు ● తాజాగా ఎమ్మెల్యేలుగా గెలుపొందిన నలుగురు ఎమ్మెల్సీలు ● ఆపరేషన్ ఆకర్ష్ ని కాంగ్రెస్ ప్రారంభిస్తుందా? అని అనుమానం**




**బత్తుల వెంకటరమణ**
**9440740015**

తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. కావాల్సిన మెజార్టీ ఉంది. కానీ ఆ పార్టీకి శాసనమండలిలో అసలు బలం లేదు. కాంగ్రెస్ పార్టీకి అధికారికంగా శాసనమండలిలో ఒకే ఒక్క సభ్యుడు జీవన్ రెడ్డి మాత్రమే ఉన్నారు. పెద్దల సభలో బీఆర్ఎస్కు పూర్తి అధిక్యం ఉంది. ఈ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్సీల రాజీనామాలతో ఉప ఎన్నికలు వస్తే తప్ప 2025 వరకు ఇతర ఎమ్మెల్సీలు ఖాళీ అయ్యే అవకాశం కూడా లేదు. కానీ రెండు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలు మాత్రం ఖాళీగా ఉన్నాయి. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు కూడా గతంలో కుర్రా సత్యనారాయణ, దాసోజు శ్రవణ్ లను కేసీఆర్ సిఫారసు చేశారు. కానీ గవర్నర్ ఆమోదించలేదు. కానీ తర్వాత మరో పేర్లను కానీ.. వారి పేర్లను కానీ గవర్నర్కు పంపలేదు. దీంతో ఆ రెండు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు ఖాళీగానే ఉన్నాయి. ఇప్పుడు వాటిని భర్తీ చేసుకునే అవకాశం కాంగ్రెస్ పార్టీకి లభించింది.ప్రస్తుతం గవర్నర్ నామినేటెడ్ కోటాలో రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో తాజాగా జరిగిన శాసనసభ ఎన్నికల్లో నలుగురు ఎమ్మెల్సీలు పోటీచేసి గెలుపొందారు. ఎమ్మెల్యేగా ప్రమాణం చేయడానికి ముందే శాసన మండలి మండలి సభ్యత్వానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. వీరిలో బీఆర్ఎస్ నుంచి ఎన్నికల్లో పోటీ చేసిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలైన కడియం శ్రీహరి , పాడి కౌశిక్ రెడ్డి , పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉన్నారు. . ఇక స్థానిక సంస్థల కోటా సభ్యుడు కసిరెడ్డి నారాయణ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా కల్వకుర్తి నుంచి పోటీ చేసి గెలుపొందారు మండలిలో బీఆర్ఎస్కు పూర్తి అధిక్యం ఉంది. బీఆర్ఎస్కు 28 మంది ఎమ్మెల్సీలు ఉన్నారు. కాంగ్రెస్ తెచ్చే బిల్లులు ఆపాలనుకుంటే పెద్ద కష్టం కాదు. ఈ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్సీల రాజీనామాలతో ఉప ఎన్నికలు వస్తే తప్ప 2025 వరకు ఇతర ఎమ్మెల్సీలు ఖాళీ అయ్యే అవకాశం కూడా లేదు. కానీ రెండు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలు మాత్రం ఖాళీగా ఉన్నాయి. గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న రెండు స్థానాలను మాత్రం త్వరలోనే భర్తీ చేసుకునే అవకాశం ఉంది. వీరితో కలిస్తే కేవలం ముగ్గురు మాత్రమే తెలంగాణ శాసనమండలిలో కాంగ్రెస్ సభ్యులు ఉంటారు. శాసనమండలి కాంగ్రెస్ పార్టీకి సవాల్ గా మారనుంది. ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మండలి సభానాయకుడు అయ్యే అవకాశం ఉంది

వీరితో కలిస్తే కేవలం ముగ్గురు మాత్రమే తెలంగాణ శాసనమండలిలో కాంగ్రెస్ సభ్యులు ఉంటారు. శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీకి అధికారికంగా ఒకే ఒక్క సభ్యుడు జీవన్ రెడ్డి మాత్రమే ఉన్నారు. మండలిలో మొత్తం 40 స్థానాలు ఉండగా బీఆర్ఎస్కు 28 మంది ఎమ్మెల్సీలు ఉన్నారు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. ఆయన కుమారుడు రాజేష్ రెడ్డి నాగర్ కర్నూలు నుంచి గెలుపొందారు. ప్రస్తుతం మండలిలో మజ్లిస్కు ఇద్దరు సభ్యులు, బీజేపీకి ఒక సభ్యుడు, ఒక స్వతంత్ర సభ్యుడు ఉన్నారు. మిగిలిన 28 మంది బీఆర్ఎస్కు చెందిన వారే ఉన్నారు.

శాసనమండలి కాంగ్రెస్ పార్టీకి సవాల్ గా మారనుంది. ఎవరికైనా ఎమ్మెల్సీలు ఇచ్చి మంత్రి పదవుల్లోకి తీసుకోవాలనుకుంటే రేవంత్ రెడ్డి ఈ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా పదవి ఇచ్చే అవకాశం ఉంది. పదేళ్లుగా కాంగ్రెస్ నేతలకు పదవులు లేక ఇబ్బంది పడుతున్నారు. పార్టీనే నమ్ముకున్న వారికి రేవంత్ ఆ రెండు సీట్లను ఇచ్చే అవకాశం ఉంది. గత తెలంగాణ ప్రభుత్వం సిఫారసు చేసిన కుర్రా సత్యనారాయణ, దాసోజు శ్రవణ్ పేర్లను గవర్నర్ ఆమోదించినట్లయితే ఎమ్మెల్సీలుగా ఆరేళ్లు ఉండేవారు. కానీ ఇప్పుడు వారికి మళ్లీ చాన్స్ రాదు. ఏపీలో వైసీపీకి ఇలాంటి పరిస్థితే వచ్చింది. అందుకే వారు కీలకమైన రాజధాని బిల్లును పాస్ చేసుకోలేకపోయారు. ఇప్పుడు అలాంటి వివాదస్పదమైనబిల్లులు కాంగ్రెస్ ప్రవేశ పెట్టదు కానీ.. చికాకు పెట్టాలనుకుంటే.. ఏమైనా చేయవచ్చని.. ఎలాంటి బిల్లులు అయినా ఆపడానికి ప్రయత్నించవచ్చని భావిస్తున్నారు. రేవంత్ తన పవర్ ను ఉపయోగించుకుని ఎమ్మెల్సీలని ఆకర్షించడమే మిగిలిందని కాంగ్రెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



# తెలంగాణ ఎన్నికల పర్వం




# 'ఇండియా' కూటమి సమావేశం వాయిదా

● మిత్ర పక్షాల్లో అసహనం ● కాంగ్రెస్ ఏకపక్ష నిర్ణయాలపై ఆగ్రహం
● తాము రాలేమన్న అఖిలేష్, మమత ● ఆసక్తి చూపని నితీష్




న్యూఢిల్లీ : ఇండియా కూటమి భేటీ డిసెంబర్ 6 (బుధవారం) ఉంటుందని ముందుగా ప్రకటించారు. ఈ క్రమంలో సమావేశాన్ని వాయిదా చేస్తూ కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో జరగవలసిన ఇండియా కూటమి సమావేశం వాయిదా పడినట్లు కాంగ్రెస్ తెలిపింది. ఈ నెల మూడవ వారంలో సమావేశం జరిగే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ సమావేశానికి హాజరు కావడం లేదని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ ఇప్పటికే ప్రకటించారు. దీంతో కూటమిలోని పార్టీల మధ్య విభేదాలు మళ్లీ రచ్చకెక్కాయి. కాంగ్రెస్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందన్న భావన ఇండియా కూటమి నేతల్లో నెలకొంది. మధ్య ప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేసిందని, మిత్ర పక్షాలను పట్టించుకోలేదన్న విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా సమాజ్‌వాదీ పార్టీ, జేడీయూ వేర్వేరుగా మధ్య ప్రదేశ్‌లో పోటీ చేశాయి. ప్రతిపక్షాల వోట్లు చీలడంతోనే మూడు రాష్ట్రాల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గెలిచిందని మమతా బెనర్జీ పేర్కొన్నారు. దీనికి కాంగ్రెస్ వైఖరే కారణమని మమత మండి పడ్డారు. అంతే కాకుండా, కాంగ్రెస్ కలుపుకోకపోవడం వల్ల ఇటువంటి ఫలితాలు వచ్చాయన్న విమర్శలు సైతం కూటమిలోని నేతల నుంచి వినిపిస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ గెలిచినా, ఇండియా కూటమి ఓట్లు చీలడం వల్ల మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని మమతా బెనర్జీ అభిప్రాయపడ్డారు. సీట్ల సర్దుబాటు ఉండాలని తాము చెప్పామని, కానీ కాంగ్రెస్ పట్టించుకోలేదని ఆమె అన్నారు. ఎన్నికల్లో గెలవాలంటే సైద్ధాంతిక బలంతో పాటు, వ్యూహం కూడా అవసమని ఆమె అభిప్రాయపడ్డారు.

2024 ఎన్నికల్లో గెలవాలంటే, తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుంటే, బీజేపీ అధికారంలోకి రాదని మమత అన్నారు. బీజేపీ వంటి పార్టీని ఎదుర్కోవాలంటే, క్రమశిక్షణ కావాలని సమాజ్‌వాది చీఫ్ అఖిలేష్ యాదవ్ కాంగ్రెస్‌కు చురకలు పెట్టారు. కలసికట్టుగా పని చేస్తే, మున్ముందు ఫలితాలు భిన్నంగా ఉంటాయని ఆయన అన్నారు. మధ్య ప్రదేశ్‌లో తమను సీట్ల సర్దుబాటుకు పిలిచి, సీట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ అవమానించిందని అఖిలేష్ విమర్శించిన విషయం విదితమే. ఇది ఇలా ఉండగా, ప్రతిపక్షాల నేతలను స్వయంగా కలుసుకుని ఇండియా బ్లాక్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సైతం 6న సమావేశానికి ఆసక్తి కనబరచడం లేదని తెలుస్తోంది. కొత్తగా ఏర్పాటైన ఇండియా బ్లాక్‌కు కాంగ్రెస్ ప్రాధాన్యం ఇవ్వడం లేదని, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ బిజీగా ఉందని నితీష్ ఇటీవల విమర్శించారు. ఈ క్రమంలో ఇండియా కూటమిలోని పార్టీల నేతల నుంచి వస్తున్న విమర్శల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కూటమి సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది.

**ఛత్తీస్‌గఢ్‌లో అద్భుతం**

7 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అభ్యర్థిపై దినసరి కూలీ ఘన విజయం సాజా నియోజకవర్గంలో కాంగ్రెస్ దిగ్గజం రవీంద్ర చౌబేపై గెలుపొందిన ఈశ్వర్ సాహూ, ఇటీవలి అల్లర్లలో కొడుకు మరణానికి కాంగ్రెస్ కారణమని ఆరోపిస్తూ న్యాయం కోసం పోరాటం ఎన్నికల బరిలోకి దిగి ఘన విజయం సొంతం చేసుకున్న వైనం


రాయ్‌పూర్ : తెలంగాణ ఎన్నికల్లో కర్నె శిరీష అలియాస్ బర్రెలక్క ఒక సంచలనం. ప్రభుత్వ నోటిఫికేషన్లు లేక కడుపు మండిన ఆమె న్యాయం కోసం ఎన్నికల బరిలోకి దిగింది. చివరకు ఓటమి చవి చూసినా ప్రజల హృదయాల్లో మాత్రం స్థానం దక్కించుకుంది. అయితే, ఛత్తీస్‌గఢ్‌లో కూడా ఒక దినసరి కూలి ఇదే విధంగా న్యాయం కోసం బరిలోకి దిగాడు. కుమారుడి హత్యతో ఆగ్రహానికి గురైన అతను ప్రజాస్వామ్యమే ఆయుధంగా ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రత్యర్థిపై ఘన విజయం సాధించాడు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఈశ్వర్ సాహూ ఒక దినసరి కూలి. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి. అతని కుమారుడు ఈ ఏడాది జరిగిన అల్లర్లల్లో కన్నుమూశాడు. ఈ ఏడాది ఏప్రిల్‌లో సాజా నియోజకవర్గంలోని బీరాన్‌పూర్ గ్రామంలో మతపరమైన అల్లర్లు జరిగాయి.

ఆ ఘటనలో మరణించిన ముగ్గురిలో ఈశ్వర్ సాహూ కుమారుడు భవనేశ్వర్ సాహూ ఒకరు. కాంగ్రెస్ హయాంలో తన కుమారుడు ఇలా దుర్మరణం చెందడాన్ని ఈశ్వర్ తట్టుకోలేకపోయాడు. కాంగ్రెస్‌పై అతనిలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. అయితే, దోషులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని బీజేపీ ప్రభుత్వం ఆరోపించింది. ఈ నేపథ్యంలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ సాహూను సాజా అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దించింది. మరొక వైపు, సాజా కాంగ్రెస్ తరఫున రాజకీయ దిగ్గజం రవీంద్ర చౌబే బరిలోకి నిలిచారు. ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవం ఆయన సొంతం. కానీ ఎన్నికల ఫలితం మాత్రం రవీంద్ర చౌబేకు ఊహించని అపజయం ఇచ్చింది. ఈశ్వర్ సాహూ రవీంద్ర చౌబేపై ఏకంగా 5527 వోట్ల మెజారిటీతో గెలుపొంది చరిత్ర సృష్టించారు. దీనితో, ఈ సామాన్యుడి విజయం యావత్ దేశం దృష్టినీ ఆకర్షించింది.

# చంద్రయాన్-3పై లేటెస్ట్ అప్‌డేట్ ఇచ్చిన ఇస్రో

## అరుదైన ప్రయోగం సక్సెస్

● ప్రొపల్షన్ మాడ్యూల్‌ను చంద్ర కక్ష్య నుంచి భూకక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు ప్రకటన ● అరుదైన ప్రయోగంలో విజయవంతమయ్యామని వెల్లడి
● ఎక్స్ వేదికగా తాజా సమాచారం పంచుకున్న ఇస్రో



బెంగళూరు : చంద్రయాన్-3 ప్రయోగానికి సంబంధించిన తాజా సమాచారాన్ని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రకటించింది. చంద్రయాన్-3 ప్రొపల్షన్ మాడ్యూల్ కక్ష్యను విజయవంతంగా మార్చినట్లు వెల్లడించింది. చంద్రుడి కక్ష్య నుంచి భూకక్ష్యలోకి తీసుకువచ్చామని, అరుదైన ఈ ప్రయోగంలో విజయవంతమయ్యామని తెలిపింది. ఒక కక్ష్య పెంపు విన్యాసం, ఒక ట్రాన్స్-ఎర్త్ ఉత్తేజిత ప్రక్రియ ద్వారా ప్రొపల్షన్ మాడ్యూల్‌ను భూకక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు వివరించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఇస్రో ప్రకటన చేసింది. కాగా, చంద్రుడి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ ప్రధాన లక్ష్యంగా ఈ ఏడాది జూలై 14న ఇస్రో చంద్రయాన్-3 ప్రయోగం చేపట్టింది. శ్రీహరికోటలోని షార్ కేంద్రం నుంచి రాకెట్ ప్రయోగాన్ని చేయగా ఆగస్టు 23న విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయింది. అనంతరం అందులోని ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడిపై తిరుగాడుతూ అక్కడి పరిస్థితులపై ప్రయోగాలు చేపట్టింది. ఈ మేరకు ఇస్రో శాస్త్రవేత్తలకు సమాచారం అందించింది. 14 రోజుల తరువాత స్లీపింగ్ మోడ్‌లో వెళ్లింది. ఆ తరువాత ప్రజ్ఞాన్ రోవర్‌ను మేల్కొలిపేందుకు శాస్త్రవేత్తలు ప్రయోగించినా ఫలితం దక్కలేదన్న విషయం విదితమే.

# ప్లకార్డ్‌లు సభలోకి తీసుకురావద్దు

● ఆ పని చేస్తే కఠిన చర్యలు తప్పవు ● సభలో గౌరవం, క్రమశిక్షణ కొనసాగింపు అవసరం ● ఎంపీలకు స్పీకర్ ఓమ్ బిర్లా హెచ్చరిక




న్యూఢిల్లీ : లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా ఎంపీలకు ఒక హెచ్చరిక జారీ చేశారు. లోక్‌సభలో ప్లకార్డులు తీసుకుని రావద్దని, సభలో గౌరవం, క్రమశిక్షణను కొనసాగించవలసిన అవసరం ఉందని స్పీకర్ పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా ప్లకార్డులు తీసుకువస్తే మాత్రం వారిపై కఠిన చర్యలు తీసుకోవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. తనపై కించపరిచే వ్యాఖ్యలు చేసినందుకు బీజేపీ ఎంపీ రమేశ్ బిధురిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ సభ్యుడు డానిష్ అలీ పార్లమెంట్ ఎదుట ప్లకార్డు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే స్పీకర్ ఓమ్ బిర్లా ఎంపీలను ఈ మేరకు హెచ్చరించారు. సోమవారం డానిష్ అలీ తన మెడకు ప్లకార్డు వేలాడదీసుకుని పార్లమెంట్ బయట నిరసన వ్యక్తం చేశారు. తనను బీజేపీ ఎంపీ రమేశ్ బిధురి కించపరిచే వ్యాఖ్యలు చేశారని, అగౌరవ పరిచారని అందులో రాసి ఉంది.

కనుక ఆయనపై చర్యలు తీసుకొని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డానిష్ అలీ కోరారు. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి స్పీకర్ ఓమ్ బిర్లా దృష్టికి తీసుకువెళ్లారు. ప్లకార్డును తొలగించాలని డానిష్ అలీకి సూచించాలని ఆయన అభ్యర్థించారు. ఈ నేపథ్యంలోనే స్పీకర్ ఓమ్ బిర్లా స్పందిస్తూ, 'సోమవారం జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ మీటింగ్‌లో కొత్త పార్లమెంట్ హౌస్‌లో ప్లకార్డులు తీసుకురాబోమని పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. పార్లమెంట్‌లో గౌరవం, క్రమశిక్షణ పాటించాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకవేళ ప్లకార్డులు తీసుకువస్తే ఆ ఎంపీలపై చర్యలు తీసుకుంటా' అని చెప్పుకొచ్చారు. ప్లకార్డులతో సభకు రావడం పార్లమెంటరీ నిబంధనలకు విరుద్ధమని స్పీకర్ స్పష్టం చేస్తూ, బీఎస్పీ ఎంపీ డానిష్ అలీని వెంటనే సభ నుంచి బయటకు వెళ్లాలని సూచించారు.

సభ నిబంధనలను ఉల్లంఘించవద్దని ప్రతి సభ్యునికీ ఆయన విజ్ఞప్తి చేశారు. అందరూ డెకోరమ్ కొనసాగించాలని, సానుకూల మనస్సుతో రావాలని ఆశిస్తున్నానని బిర్లా చెప్పారు. కానీ, స్పీకర్ మాటలను పట్టించుకోకుండా రమేష్ బిధూరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డానిష్ అలీ తన నిరసనలు కొనసాగించారు. దీనితో స్పీకర్ సహనం కోల్పోయారు. ప్లకార్డులతో సభకు రావడానికి ఎవరినీ అనుమతించనని ఆయన తెగేసి చెప్పారు. అనంతరం సభను మధ్యాహ్నం 12 గంటల వరకు ఓమ్ బిర్లా వాయిదా వేశారు.

# బ్రిటన్ వీసా నిబంధనలు మరింత కఠినతరం

● భారతీయులపై తీవ్ర ప్రభావం ● వచ్చే ఏడాది బ్రిటన్‌లో ఎన్నికలు
● ప్రజామోదం కోసం వలసల నిరోధానికి నడుం బిగించిన రిషి సునాక్ ప్రభుత్వం ● ఉపాధి వీసాకు సంబంధించి కనీస వేతనం భారీగా పెంపు



లండన్ : వచ్చే ఏడాది బ్రిటన్‌లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రిషి సునాక్ ప్రభుత్వం దేశంలోకి వలసల నిరోధానికి రంగంలోకి దిగింది. అధిక వేతనాలు ఉన్న వారికే ఉపాధి వీసాలు దక్కేలా కొత్త రూల్స్ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు బ్రిటన్ హోమ్ శాఖ మంత్రి జేమ్స్ క్లెవర్లీ హౌస్ ఆఫ్ కామన్స్‌లో బిల్లు పెట్టారు. దీనికి ఆమోదం దక్కితే భారతీయులపై తీవ్ర ప్రభావం తప్పదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. తాజా బిల్లులో వీసా నిబంధనల్లో పలు మార్పులు చేశారు. బ్రిటన్ స్కిల్డ్ వర్కర్ వీసా పొందేందుకు గతంలో కనీసం వేతనం 26200 పౌండ్లుగా ఉండేది. తాజాగా ఈ వేతనాన్ని 38700 పౌండ్ల వరకు పెంచారు. ఇక కుటుంబ వీసాకు గతంలో కనీస వేతనం 18600 కాగా ప్రస్తుతం దీనిని కూడా 38700 పౌండ్లకు పెంచారు. హెల్త్ అండ్ కేర్ వీసాదారులు ఇకపై తమ కుటుంబ సభ్యులను బ్రిటన్‌కు తీసుకురాలేరు. కేర్ క్వాలిటీ కమిషన్ పర్యవేక్షణలోని కార్యకలాపాలకు సంబంధించి మాత్రమే వారు ఇతరులకు వీసా స్పాన్సర్ చేయగలరు. స్టూడెంట్ వీసాపై ప్రస్తుతం అమలవుతున్న కఠిన నిబంధనలు వలసలను చాలా వరకు తగ్గిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# ఉద్యోగుల ఐక్యతను చూపే సమయం ఆసన్నమైంది

● డిసెంబర్ 10న మహాసభను జయప్రదం చేయండి ● మహాసభ వేదికగా రాష్ట్ర కమిటీ ఆవిర్భావం ● ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మహాసభకు వేలాదిగా తరలి రండి ● విజయవాడ రెవెన్యూ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఏపీజేఏసీ అమరావతి అసోసియేట్ చైర్మన్ టీవీ ఫణి పేర్రాజు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పిలుపు




విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీ జెఏసి అమరావతి అనుబంధంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 10న విజయవాడ జింఖానా గ్రౌండ్స్, గాంధీనగర్ లో రాష్ట్రస్థాయి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రథమ మహాసభ జరుగుతుందని ఈ మహాసభకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరూ విచ్చేసి జయప్రదం చేయాలని ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర అసోసియేట్ చైర్మన్ టీవీ ఫణి పేర్రాజు, అలాగే ఏపీజేఏసీ అమరావతి, కాంట్రాక్టు అండ్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు పిలుపునిచ్చారు. మహాసభ విజయవంతం చేయుటలో భాగంగా మంగళవారం 26 జిల్లాల్లో జరుగుతున్న మీడియా సమావేశాల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి విజయవాడ రెవెన్యూ భవన్ లో ఎన్టీఆర్ జిల్లా ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ డి. ఈశ్వర్, అసోసియేట్ చైర్మన్ డి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో విజయవాడ రెవెన్యూ భవన్లో మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీవీ ఫణిపేర్రాజు, బత్తిన రామకృష్ణ, అల్లం సురేష్ బాబు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర అసోసియేట్ చైర్మన్ టీవీ ఫణి పేర్రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఏకం చేసి ఒక సంఘంగా ఏర్పాటు చేయాలని ఏపీ జెఏసి అమరావతి అనుబంధంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ వారు 26 జిల్లాల్లో జిల్లా కమిటీలను పూర్తిచేసి డిసెంబర్ 10వ తేదీన రాష్ట్ర కమిటీ ఎన్నిక జరుగుతున్న కారణంగా అదే రోజు రాష్ట్ర స్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాసభ ఏర్పాటు చేసి మహాసభ వేదిక ద్వారా ప్రభుత్వానికి సమస్యలు విన్నవించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ ఏజెన్సీల దోపిడీకి బలి పశువులైన ఉద్యోగులను వారి భారి నుండి విముక్తి పరిచి రాష్ట్ర ప్రభుత్వం ఔటసోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం కోసం ఆప్కాస్ ను ఏర్పాటు చేసి ఉద్యోగులకు ప్రతినెలా వేతనాలు అందిస్తూ కాసంత మేలు చేసిందన్నారు ఆప్కాస్ ఏర్పాటు అయినప్పటికీ ఉద్యోగులకు శ్రమకు వేతనం లేనప్పటికీ దీనికి తోడు ప్రభుత్వ పథకాలు ఇతర రాయితీలు నిలిపివేయడం జరిగిందన్నారు. అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న సగటు ఔట్సోర్సింగ్ చిత్తశుద్ధితో అభద్రతాభావంతో పనిచేస్తున్నప్పటికీ కనీస వేతనం లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడని తెలుపుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరూ యూనిటీగా ముందుకు సాగి ప్రభుత్వానికి చిరుద్యోగులు ఐక్యతను చాటాలన్నారు.

మహాసభకు ఎన్టీఆర్ జిల్లా మరియు దాని పరిధిలో ఉన్న అన్ని శాఖాధిపతుల కార్యాలయాల నుండి అధిక సంఖ్యలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఏపీ జేఏసీ అమరావతి ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ డి.ఈశ్వర్ మాట్లాడుతూ చిరు ఉద్యోగులకు ఏపీజేఏసీ అమరావతి అండగా ఉంటుందని వారి సమస్యల పట్ల కూడా సానుకూలంగా స్పందిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తీసుకుని వెళుతున్నారని తెలిపారు. ఉద్యోగులు ఐక్యంగా సమస్యలపై ముందుకు వెళ్లాలి తప్ప ఒక్కొక్కరుగా వెళ్లకూడదని, అన్ని శాఖల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కలిసి జిల్లాల వారీగా అసోసియేషన్ గా ఏర్పడడం ఐక్యతకు చిహ్నం అని తెలియజేశారు. డిసెంబర్ 10న జరిగే రాష్ట్రస్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాసభకు రాష్ట్రం నలుమూలల నుండి, ఎన్టీఆర్ జిల్లా నుండి అధిక సంఖ్యలో హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ఏపీ జెఏసి అమరావతి ఎన్టీఆర్ జిల్లా అసోసియేట్ చైర్మన్ డి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎప్పుడైతే ఐక్యంగా పోరాడుతామో అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని ఐక్యంగా ఉండడం ఉద్యోగులవంతని సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వం వంతుగా భావించి ఐక్యతను చూపేందుకు డిసెంబర్ 10న జరిగే రాష్ట్ర స్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రథమ సభకు రాష్ట్రంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ వేలాదిగా హాజరై ఐక్యతను చాటాలన్నారు. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు మహాసభను ఉపయోగించుకుని ప్రభుత్వం ద్వారా రావాల్సిన హక్కులు రాయితీలు సాధించుకోవాలని ఉద్యోగులకు సూచిస్తూ అందరూ ఉద్యోగులు ఐక్యంగా ఉన్నారని సంకేతం మహాసభ విజయవంతం ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు.


ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యదర్శి బి రామకృష్ణ, ,కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వి సతీష్, కృష్ణాజిల్లా అధ్యక్షులు, శాంతారామ్, ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ సుశీల, అసోసియేషన్ నాయకులు సంపత్, యానాది బాబు, సుధీర్, భూషణం తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యకాండ అఖండ పారాయణంతో

# మార్మోగిన సప్తగిరులు



తిరుమల మేజర్ న్యూస్: తెల్లని పొగమంచు తెరల నడుమ, శేష గిరులే హిమగిరులను తలపిస్తున్న వేళ లోక కల్యాణార్థం శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై మంగళవారం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు 5వ విడత అయోధ్యా కాండ అఖండ పారాయణంతో తిరుమలగిరులు మార్మోగాయి. ఇందులో 14 నుండి 17వ సర్గల వరకు గల 186 శ్లోకాలను పారాయణం చేశారు. యోగవాసిష్టం – ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు పారాయణం చేశారు. వేద పండితులు అఖండ పారాయణం చేయగా పలువురు భక్తులు భక్తిభావంతో వారిని అనుసరించి శ్లోక పారాయణం చేశారు.



దర్మగిరి వేద విజ్ఞానపీఠంకు చెందిన ప్రముఖ పండితులు రామానుజాచార్యులు, అనంత వేణుగోపాల్, మారుతి శ్లోక పారాయణం చేశారు. అఖండ పారాయణంలో ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేద అధ్యాయన సంస్థకు చెందిన వేద పారాయణ దారులు, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయానికి చెందిన పండితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు మధుసూదన్, లావణ్య బృందం పాహిరామ ప్రభో, పాహిరామ ప్రభో.. సంకీర్తనను కార్యక్రమ ప్రారంభంలో, జయ హనుమ జయ హనుమ... నామ సంకీర్తనను చివరిలో ఆలపించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, పండితులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీవారి ఆశీస్సులతో నిండిన జలాశయాలు

● శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమంతో విస్తారంగా వర్షాలు ● తిరుమలకు ఏడాదికి సరిపడా తాగునీళ్లు ● టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి



తిరుమల మేజర్ న్యూస్: శ్రీవారి అనుగ్రహంతో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు పూర్తిగా నిండాయని, దాదావు ఏడాదికి సరిపడా తాగు నీళ్లు ఉన్నట్లు టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. మైచాంగ్ తుఫాను కారణంగా గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో తిరుమలలో నిండిన జలాశయాలను మంగళవారం ఛైర్మన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, 15 రోజుల క్రితం తిరుమల, తిరుపతిలలో నీటి కొరత ఎక్కువగా ఉన్నదని, దీనిని అధిగమించడానికి కండలేరు రిజర్వాయర్ నుండి నీటిని పంపింగ్ చేయాలని నిర్ణయించామన్నారు. గత నెల 23వ తేదీ శ్రీవారి పాదాల చెంత అలిపిరిలోని సప్తగోప్రదక్షిణ మందిరంలో శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం ప్రారంభించినట్లు తెలిపారు. ఆ రోజు నుండే స్వామివారి అనుగ్రహంతో తిరుమల, తిరుపతిలలో ప్రారంభమైన వర్షాలు, గత రెండు రోజుల్లో 24 సెంటి మీటర్ల వర్షపాతం నమోదైందన్నారు.

టీటీడీ అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి డ్యాంల నుండి నీటిని విడుదల చేస్తారన్నారు. ఇందులో భాగంగా ఇవాళ తెల్లవారుఝామున గోగర్భం, పాప వినాశనం, ఆకాశగంగ డ్యామ్ గేట్లను అధికారులు తెరచి నీటిని బయటకు వదిలినట్లు వివరించారు. ఛైర్మన్ వెంట జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, సిఈ నాగేశ్వరావు, ఎస్ఈ – 2 జగదీశ్వర్ రెడ్డి, ఈఈ –5 ఈఈ(వాటర్ వర్క్స్) శ్రీహరి, విజివో నంద కిషోర్, ఇతర అధికారులు ఉన్నారు.

## తిరుమలలో అత్యున్నత ప్రమాణాలతో

# అన్నప్రసాదాలు - టీటీడీ అధ్యక్షులు

తిరుమల మేజర్ న్యూస్: తిరుమలకు ప్రతి రోజు ప్రపంచం నలుమూలల నుండి విచ్చేసే లక్షలాది మంది భక్తులకు టీటీడీ అత్యున్నత ప్రమాణాలతో అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు ధర్మకర్త మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. తిరుమలలో మంగళవారం అధ్యక్షులు మీడియాతో మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్న ఆలయాల్లో టీటీడీ ప్రథమ స్థానంలో నిలుస్తోందన్నారు. ఇటీవల తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవంలో బియ్యం సరిగా ఉడకలేదని కొందరు భక్తులు ఆందోళన చేసినట్లు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. దాదావు 700 మంది ఉన్నహాల్లో కేవలం 15 మంది మాత్రమే భోజనం చేస్తున్న మిగిలిన భక్తులను రెచ్చ కొట్టేవిధంగా మాట్లాడటం పలు అనుమానాలు కలిగిస్తోందన్నారు. ఇప్పటి వరకు టీటీడీపై చిన్న ఫిర్యాదు కూడా లేకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు చెప్పారు. సాదారణంగా ఒక్కొక్కరి ఆహారపు అలవాట్లు ఒక్కో విధంగా ఉంటుందన్నారు. స్వామివారి దగ్గర ప్రతి ఒక్కరు సంయమనంతో ఉండాలన్నారు. అన్నప్రసాదంలో ఏదైన పొరపాట్లు జరిగి ఉంటే సరిదిద్దుకుంటామని అధ్యక్షులు వివరించారు.

## ఎన్టీఆర్ జిల్లాలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన దేవినేని

ఎన్టీఆర్ జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : మిచౌంగ్ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో పంటలు నీట మునిగి, గాలులకు నేలవాలి రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. దేశానికి పట్టెడన్నం పెట్టాలన్న ఉద్దేశంతో కష్టపడే రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని తెలిపారు. పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఉదారంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కొత్తూరు తాడేపల్లిలో 2 వేల ఎకరాల వరకు పంట దెబ్బతిన్నదని, అధికార యంత్రాంగం దెబ్బతిన్న పంటలను, రైతుల వివరాలను త్వరితగతిన నమోదు చేసి రైతును ఆదుకోవాలన్నారు. ఎకరానికి 30 నుండి 35 వేల రూపాయల పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి చేతికొచ్చే సమయంలో పంటలు దెబ్బ తినడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో ఇంజన్లతో నీరు పెట్టిన రైతులకు ఎకరానికి ఐదు నుంచి పదివేల రూపాయలు అదనవు ఖర్చు అయిందని దేవినేని ఉమా వెల్లడించారు.

## కెసిఆర్ కేటీఆర్‌లతో ఎమ్మెల్యే విజయుడు భేటీ

### శుభాకాంక్షలు తెలిపిన నేతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:బిఆర్ఎస్ అధినేత చంద్రశేఖర రావు ను ఎర్రవెల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మంగళవారం కలుసుకున్నారు.ఈ సందర్భంగా అధినేత ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎన్నికల్లో విజయం సాధించిన విజయుడును అభినందించారు. ఎంఎల్ సి చల్ల వెంకటరామిరెడ్డి తో పాటు పలువురు పార్టీ నేతలు ఆయన వెంట ఉన్నారు.

# సీఎం పీఠంపై రేవంత్ రెడ్డి

## స్పష్టతకు వచ్చిన హై కమాండ్

● అధికారికంగా ప్రకటించిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ ● ఢిల్లీలో ఉన్నత స్థాయిలో అగ్రనేతల భేటీలు ● మంత్రివర్గ కూర్పుపై సైతం చర్చ ● సీనియర్లకు కీలక పదవులు ● ముఖ్యమంత్రి పీఠం విషయంలో సీనియర్లను ఒప్పించిన మల్లికార్జున ఖర్గే ● మల్లు భట్టి విక్రమార్క,ఉత్తంకుమార్ రెడ్డి, శివకుమార్, మాణిక్ రావ్ ఠాక్రేలతో విడివిడిగా భేటీలు ● ఏఐసీసీ పెద్దల సుదీర్ఘ కసరత్తు కొలిక్కి ● ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగనున్న రేవంత్ రెడ్డి ● కర్ణాటక భయంతో రెండున్నర ఏళ్ల ప్రతిపాదనకు రాహుల్ గాంధీ తిరస్కరణ ● డిసెంబర్ 7న గురువారం ప్రమాణ స్వీకారం! ● తరలిరానున్న రాహుల్ గాంధీ, ప్రియాంక వంటి అగ్రనేతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:

రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గ కూర్పుపై ఢిల్లీలో మంగళవారం జరిగిన ఉన్నత స్థాయి చర్చలు ఒక కొలిక్కి వచ్చాయి. జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే వద్ద జరిగిన సమావేశంలో పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ వేణుగోపాల్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ అంశాలపై స్పష్టతకు వచ్చారు. ఈ నేపథ్యంలో ఈనెల 7వ తేదీన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసేందుకు మార్గం సుగమం అయింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని ఎంపిక చేసినట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ మంగళవారం సాయంత్రం అధికారికంగా ప్రకటించారు.అదే విధంగా పార్టీలో అత్యంత సీనియర్ నేతలైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు వంటి సీనియర్లకు సంబంధించిన పదవులపై కాంగ్రెస్ హై కమాండ్ స్పష్టతకు వచ్చింది. దీంతో నెలకొన్న వివాదం సద్దుమణిగింది .సీనియర్లకు ఏఐసీసీ నాయకులు ముఖ్యమంత్రి పదవి విషయంలో నచ్చ చెప్పారు అధిష్టాన వర్గం ప్రతిపాదనలకు సీనియర్లు కూడా సానుకూలంగా స్పందించడంతో కథ సుఖాంతమైంది. ఢిల్లీలో సంభవించిన రెండు రోజుల పరిణామాల పరిస్థితుల్లో తెలంగాణలో కొనసాగుతున్న హైడ్రామాకు తెర పడిందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. సుదీర్ఘ కసరత్తు అనంతరం ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై కొనసాగుతున్న సస్పెన్సు ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తెర దించడంతో పార్టీ శ్రేణులు నెలకొన్న సందిగ్ధత సుఖాంతమైంది. సీఎల్పీ సమావేశం ఆమోదించిన తీర్మానానికి అధికారికంగా ఆమోదముద్ర వేసింది.దేశ రాజధానిలో ఏఐసీసీ అధినేత మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగిన సమావేశం ముగిసిన అనంతరం కీలకమైన అంశాలు వెల్లడయ్యాయి. పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, పరిశీలకుడు,కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఇన్చార్జ్ మాణిక్ రావు ఠాకరే, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇందులో పాల్గొనడమే కాకుండా తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. తెలంగాణలో నెలకొన్న పరిణామాలపై శివకుమార్ మరియు మాణిక్రావు ఠాక్రే అధిష్టాన వర్గానికి వివరించారు. ఎమ్మెల్యేల నుంచి సేకరించిన అభిప్రాయాలను కూడా ఏఐసీసీకి నివేదించారు.

ఈ భేటీ సందర్భంగా రేవంత్ రెడ్డి పేరును కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క లేవదీసిన అంశాల పట్ల వివరణ ఇచ్చింది. మల్లికార్జున ఖర్గే వారితో వేర్వేరుగా మాట్లాడారు. ఈ పరిణామాల నేపథ్యంలో రేవంత్ రెడ్డి పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 7వ తేదీన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. కొత్తగా ఆవిర్భవించిన రాష్ట్రానికి ఆయన మూడో ముఖ్యమంత్రి అవుతారు. ఆయనతో పాటు కొందరు మంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తారు. కాంగ్రెస్ పార్టీ ఇక్కడ తొలిసారిగా ప్రభుత్వాన్ని నెలకొల్పనుంది.రేవంత్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసే విషయంలో సీనియర్ నేతలను కాంగ్రెస్ అధిష్ఠానం ఎలా ఒప్పించగలిగిందనేది చర్చనీయాంశమౌతోంది. తొలుత రెండున్నర సంవత్సరాల పాటు ముఖ్యమంత్రి పదవి పంచాలనే ప్రతిపాదన కూడా ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్లు చెబుతున్నారు.తొలి రెండున్నర సంవత్సరాలు దళిత ముఖ్యమంత్రి లేదా అగ్రవర్ణ సీఎం, చివరి రెండున్నర సంవత్సరాలు అటు ఇటుగా మార్చాలనే ప్రతిపాదన వచ్చిందని సమాచారం. దీనికి మల్లికార్జున ఖర్గే గానీ, రాహుల్ గాంధీ గానీ పెద్దగా ఆసక్తి చూపలేదని చెబుతున్నారు.

ముఖ్యమంత్రి సీటు షేరింగ్ పరిస్థితే వస్తే పొరుగునే ఉన్న కర్ణాటకలోనూ అదే డిమాండ్ వస్తుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని అంటున్నారు.దీనికి బదులుగా భట్టి విక్రమార్కకు ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడానికి వారిద్దరూ అంగీకరించడం జరిగింది. కీలకమైన శాఖలు ఆయన ఆధీనంలో ఉండేలా కేబినెట్లో నంబర్ టూ గా భావించే హోం మంత్రిత్వ శాఖను తనకే అప్పగించాలని భట్టి ప్రతిపాదించగా, దీనికి సూచనప్రాయంగా అంగీకరించారని సమాచారం.పాతకాపులైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు కీలకమైన, ప్రాధాన్యత గల మంత్రిత్వ శాఖలను అప్పగించాలనే ఒప్పందం కుదిరినట్లు తెలుస్తోంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కూడా కేబినెట్లో తీసుకోవచ్చనే ప్రచారం జరుగుతున్నది. హోం, ఆర్థికం, జల వనరులు, విద్యుత్, మున్సిపాలిటీలు ఇలా కొన్ని ప్రాధాన్యత శాఖలను వారికి అప్పగించాల్సి ఉంటుందనే డిమాండ్ పెట్టారని చెబుతున్నారు. నామినేటెడ్ పోస్టుల్లో కూడా ప్రాధాన్యత గల కార్పొరేషన్లను తాము సూచించిన వారికి, తమ అనుచరులకు ఇవ్వాలని డిమాండ్ చేశారని, దీనికి కాంగ్రెస్ హైకమాండ్ అంగీకరించిందని అంటున్నారు.

**బిజీగా శివకుమార్**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల్లో కీలకంగా మారిన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి శివ కుమార్ హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసేదాకా ఆయన తెలంగాణ పార్టీ నాయకత్వానికి అందుబాటులో ఉంటారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని పార్టీ అధిష్టాన వర్గానికి చేరవేయడంలో శివకుమార్ దే కీలక భూమిక. శివకుమార్ నివేదిక ఆధారంగానే అధిష్టాన వర్గం కూడా కీలకమైన నిర్ణయాలను తీసుకుంది.

**రాహుల్, ప్రియాంక రాక**

ఇదిలా ఉండగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వంటి దిగ్గజ నేతలు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. దీనికి సంబంధించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. నాటకలో కూడా ప్రమాణ స్వీకారం ఉత్సవానికి ప్రియాంక గాంధీ రాహుల్ గాంధీ వచ్చారు. తెలంగాణ కూడా ఈ ఇరువురు రానున్నారు.

# మిచాంగ్ ఇలా వచ్చి.. అలా ముంచేసింది

● 11 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ ● జిల్లాల్లో పలు చోట్ల నేలకొరిగిన వరిపంట, అరటి తోటలు ● భారీ వర్షాలతో ఏలూరులో కంట్రోల్ రూంల ఏర్పాటు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : మిచాంగ్ తుపాను బీభత్సం సృష్టించింది. మధ్యాహ్నం 12:30 నుంచి 2:30 గంటల మధ్య బాపట్ల సమీపంలో తీరం దాటింది. రాగల రెండు గంటల్లో తీవ్ర తుపాను క్రమంగా తుపానుగా బలహీనపడుతూ, ఉత్తర దిశలో ప్రయాణిస్తుంది. తీరం వెంబడి గంటకు 100 కి.మీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తున్నాయి. చెట్లు విరిగిపడి, వాహనాలు ధ్వంసం అయ్యాయి. తీరం దాటినప్పటికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు, పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. వాతావరణ శాఖ 11 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. బాపట్ల సముద్ర తీరం అల్లకల్లోలంగా మారింది. ఎగిపడుతున్న అలలు, భారీ వర్షాలతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ సహాయక చర్యలు ముమ్మరం చేసింది. తుపానుపై ప్రజలను అప్రమత్తం చేసింది. విపత్తు నిర్వహణ శాఖ 4 కోట్ల మంది సెల్ఫోన్లకు అలర్ట్ మెసేజ్లు పంపింది. 25 మండలాలు, 54 గ్రామాలు, 2 పట్టణాలపై తుపాను అధిక ప్రభావం చూపింది. జిల్లాల్లో 211 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసింది. 10 వేల మందిని పునరావాస శిబిరాలకు అధికారులు తరలించారు. తుపాను సహాయ చర్యల కోసం 11 జిల్లాలకు రూ.20 వేల కోట్లు నిధులు ప్రభుత్వం విడుదల చేసింది. 36 గంటలపాటు అప్రమత్తంగా ఉండాలని వాతా వరణ శాఖ సూచించింది. జిల్లాల్లో పలు చోట్ల వరిపంట, అరటి తోటలు నేలకొరిగాయి.

**తీరం దాటిన మిచాంగ్ తీవ్ర తుపాను :** తీవ్ర తుపాను మిగ్జాం బాపట్ల సమీపంలో తీరం దాటింది. దీంతో తీరం వెంబడి గంటకు 90-100కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి. రాగల 2 గంటల్లో మిగ్జాం తుపానుగా బలహీనపడనుంది. అనంతరం 6 గంటల్లో వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. తుపాను తీరం దాటినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మిగ్జాం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా పలు తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. వర్షాలు, ఈదురుగాలుల తీవ్రతతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది. పశ్చిమ గోదావరి, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో నష్టం ఎక్కువగా జరిగింది. రాయలసీమ ప్రాంతంలోని కొన్ని జిల్లాల్లోనూ తుపాను ప్రభావం కనిపించింది. వరి, పొగాకు, పసువు, అరటి పంటలు దెబ్బతిన్నాయి. తుపాను ప్రభావంతో ఈదురుగాలులకు పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేల కూలాయి.

ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రి వద్ద భారీగా నీరు నిలిచిపోయింది. ఆస్పత్రి లోపల కూడా నీరు చేరడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. పెదవేగి, పెదపాడు, వట్లూరు తదితర ప్రాంతాల్లో రహదారికి అడ్డంగా చెట్లు కూలిపోయాయి. పోలవరం, జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, టి.నరసాపురం తదితర మండలాల్లో వేరుశనగ, పొగాకు, మినుము పంటలు నీట మునిగాయి.భారీ వర్షాలతో ఏలూరులో కంట్రోల్ రూంల ఏర్పాటు : రాష్ట్రంపై



మిచౌంగ్ తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉంది. తుఫాను నేపథ్యంలో ఏలూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరపి లేకుండా వర్షాలు పడుతున్నాయి. వర్షాల నేపథ్యంలో ఏలూరు జిల్లాలో అధికారులు కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్లను అత్యవసర సహాయం కోసం వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. నేడు, రేవు భారీ, అతి భారీ వర్షాలు ఉంటాయన్నారు. ప్రజలు అవసరమైతే తప్ప ఇంటిని వదిలి బయటికి రావద్దని అన్నారు. బలహీనంగా ఉన్న ఏటిగట్లు, వంతెనలు, తదితర ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రసన్న వేంకటేష్ వెల్లడించారు.

**శ్రీకాళహస్తిలో పొంగిపొర్లుతున్న వాగులు :** మిచౌంగ్ తుఫాను ప్రభావంతో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో వరద ఉధ్ధృతంగా ప్రవహిస్తోంది. పల్లం రహదారిపై వాగులు పొంగిపొర్లుతుండటంతో రాకపోకలు స్తంభించాయి. పాపా నాయుడుపేట-చెన్నంపల్లి రహదారి కొట్టుకుపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్ విద్యుత్ ఉపకేంద్రం ఆవరణలోకి పెద్దఎత్తున వరద నీరు చేరి ట్రాన్స్ఫార్మర్లు నీట మునిగాయి. పట్టణంలోని పేదల గుడిసెల్లోకి నీరు చేరడంతో అధికారులు పునరావాస కేంద్రానికి తరలించారు.




## ఇద్దరు సీఎంల ప్రతిపాదనకు రాహుల్ నో

### ఇతర రాష్ట్రాలకు లింకు పెట్టిన అగ్ర నేత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రెండున్నర సంవత్సరాలు చొప్పున ముఖ్యమంత్రి పదవిని పంచాలని వచ్చిన ప్రతిపాదనను ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ తిరస్కరించారు. మంగళవారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో జరిగిన సమావేశంలో ఈ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అయితే ఈ పద్ధతి కి శ్రీకారం చుట్టడం మంచి సంప్రదాయం కాదని ఆయన పేర్కొన్నారు. ఈ తరహా ప్రయోగాన్ని తెలంగాణ రాష్ట్రంలో చేసిన పక్షంలో ఇతర రాష్ట్రాల్లో తలనొప్పి తప్పదని ఆయన అభిప్రాయపడ్డారు. సమీప భవిష్యత్తులో కూడా ఆ విధంగా ఇబ్బందులు తలెత్తుతాయని చెప్పారు. తెలంగాణలో ఇద్దరు ముఖ్యమంత్రుల పద్ధతిని అనుసరించిన పక్షంలో, పొరుగునే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కూడా ఇబ్బందులు తలెత్తుతాయని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. రాహుల్ గాంధీ అభిప్రాయానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మద్దతుగా నిలవడంతో ఆ ప్రతిపాదన వీగిపోయింది. ఈ విషయంలో కాంగ్రెస్ తెలంగాణ సీనియర్ నేతలు ఉత్తంకుమార్ రెడ్డి, మల్లు బట్టి విక్రమార్క సైతం అంగీకరించారు. వాస్తవానికి రెండున్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క, రెండున్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని నియమించాలని ప్రతిపాదన పార్టీ పెద్దల ముందుకు వచ్చింది. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ భేటీలో కూడా రేవంత్ రెడ్డికి మద్దతుగా 44 మంది ఎమ్మెల్యేలు నిలిచారు. దాన్ని కూడా అధిష్టాన వర్గం పరిగణనలోకి తీసుకుంది.

## నేడు రాష్ట్రవ్యాప్తంగా నివాళులు

● అన్ని జిల్లాల జెడ్పీచైర్మన్లు, జిల్లా అధ్యక్షులు దివంగత జనగామ జడ్పీచైర్మన్ ● పాగాల సంపత్‌రెడ్డికి పార్టీ కార్యాలయాల్లో కార్యక్రమాల నిర్వహణ ● బి.ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు ● సంపత్ రెడ్డి కుటుంబానికి పరామర్శ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: జనగామ జడ్పీచైర్మన్ పాగాల సంపత్రెడ్డి పార్థివదేహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులు అర్పించారు. సంపత్ రెడ్డి కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించిన కేటీఆర్, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన పాగాల సంపత్రెడ్డి హఠాన్మరణం బాధాకరం అన్నారు. 14 ఏళ్లు కేసీఆర్ వెంట సైనికుడిలా ఉండి పని చేశారని, సంపత్రెడ్డి మరణం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తను కలచి వేసిందన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా సంపత్రెడ్డి క్రియాశీలకంగా పని చేశారని, పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చినా నిబద్ధతతో పనిచేస్తూ విజయవంతం చేశారన్నారు. సంపత్రెడ్డి కుటుబానికి కేసీఆర్, పార్టీ శ్రేణుల తరవున ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంపత్రెడ్డి మరణం పార్టీకి తీరని లోటన్న కేటీఆర్, వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల జెడ్పీచైర్మన్లు, జిల్లా అధ్యక్షులు పార్టీ కార్యాలయాల్లో ఈ నెల ఆరో తేదీన బుధవారం ఘనంగా నివాళులు అర్పించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం మరిన్ని సహాయక చర్యలు చేపట్టాలి

● అత్యధికంగా నష్టపోయిన జిల్లాలకు తక్షణమే నష్ట పరిహారం అందజేయాలి ● తుఫాను బాధితులకు అండగా ఉండాలంటూ డీసీసీ అధ్యక్షులకు ఆదేశాలు ● సహాయ చర్యల్లో పాల్గొనాలని కాంగ్రెస్ శ్రేణులకు ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పిలుపు ● వీడియో కాన్ఫరెన్స్‌లో నేతలకు పలు సూచనలు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : దక్షిణ కోస్తా తీరాన్ని అతలాకుతలం చేస్తున్న మిగ్జామ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని సహాయక చర్యలు చేపట్టాలని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు సూచించారు. ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, క్రిష్టా, ఉభయ గోదావరి, విశాఖ జిల్లాల్లో తుఫాను తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మంగళవారం బాధిత జిల్లాల డీసీసీ అధ్యక్షులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అండగా ఉండాలని వారికి ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు, అవకాశం ఉన్న వారందరూ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో జరిగే సహాయ చర్యల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. తుఫాను బాధిత జిల్లాల డీసీసీ అధ్యక్షులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ గత రెండు రోజులుగా మిగ్జామ్ తుఫాను ప్రభావంతో వేలాదిగా ప్రజలు నిరాశ్రయిలయ్యారని వారికి పార్టీ పరంగా నైతిక మద్ధతు ఇవ్వడంతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే నష్ట పరిహారం, ఇతర సహాయాలు సత్వరమే అందించేందుకు సహకారం అందించాలని సూచించారు.

ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరుతో పాటు క్రిష్ణా జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మిగ్జామ్ తీవ్ర రూపం దాల్చిన నేపథ్యంలో సార్వా వరి పంట వేసిన రైతులతో పాటు ప్రత్తి, మిరప, పసువు, మొక్కజొన్న పంటలు వేసిన వారి పొలాలన్నీ నీట మునిగి కోట్లాది రూపాయిల పంట నష్టం వాటిల్లిందని పీసీసీ అధ్యక్షులు ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి రైతుల విషయంలో ప్రభుత్వం సాధ్యమైనంత వేగంగా చర్యలు తీసుకోవాలన్నారు. మిగ్జామ్ తుఫాను ప్రభావంతో తీవ్ర భయానక పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతేనే ఇళ్ల నుంచి బయటకు రావాలని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుదరాజు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించి, వైద్య, ఆరోగ్య శాఖ పరంగా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. తుఫాను ప్రభావంతో తీవ్రంగా నష్ట పోయిన రైతాంగాన్ని యుద్ధ ప్రాతిపదికన ఆదుకునే క్రమంలో సాధ్యమైనంత త్వరగా పంట నష్టం సమాచారాన్ని కేంద్రానికి పంపి, కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా తుఫాను నష్ట పరిహారం వేగంగా అందే విధంగా చర్యలు చేపట్టాలని పీసీసీ అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో మిగ్జామ్ తుఫాను చేసిన నష్టాన్ని పార్లమెంట్ సాక్షిగా కేంద్రానికి నివేదించాలన్నారు.






# విజేతలు పరాజితులు




**ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికలలో ప్రధాని మోడీ అన్నింటా ప్రముఖంగా నిలిచారు . షా, నడ్డాల వ్యూహాలకు తోడు శివరాజ్ సింగ్ చౌహాన్ 'లడ్లీ బెహనా' వంటి కార్యక్రమాలు బిజెపి విజయానికి దోహదపడ్డాయి మరియు ఆయనను సిఎం కుర్చీలో ఉంచవచ్చు. కమల్ నాథ్ ప్రభుత్వ పతనంలో జ్యోతిరాదిత్య సింధియా పాత్ర మరియు గ్వాలియర్ - చంబల్ ప్రాంతంలో అతని పనితీరు అతన్ని సిఎం పదవికి సంభావ్య అభ్యర్థిగా చేశాయి. వసుంధర రాజే యొక్క ప్రజాదరణ రాజస్థాన్‌లో మూడవసారి ముఖ్యమంత్రిగా వస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఇటు తెలంగాణాలో రేవంత్ కాంగ్రెస్‌లో చేరిన నాటి నుంచి తన బలాన్ని బలగాన్ని పెంచుకుంటూ ఇప్పుడు సిఎం స్థాయికి ఎదిఆరు. అదే కాంగ్రెస్ నేతలైన రాహుల్- ప్రియాంకల జోడీ ప్రచారం అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పీఠాలను చేజార్చింది. ఇలా విజేతలు పరాజితులగురించి ఓసారి పరికిస్తే....**

## మోడీ

ఎంపి, రాజస్థాన్ మరియు ఛత్తీస్‌గఢ్‌లకు సిఎం పేర్లను పార్టీ ప్రకటించకుండా అన్నీ తానై ప్రచారం ముమ్మరంగా కొనసాగించడంతో మోడీ అక్కడ బిజేఇప విజయానికి బాటలు వేయటంతో సక్సెస్ అయ్యారు. ప్రధానంగా ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నిలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవటం. కేంద్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతపై ఎంపీలలో ఉన్న భయాన్ని తొలగించి స్థనిక నాయకత్వంతో కలిసి ప్రజాదరణను ప్రభావితం చేయడానికి చేసిన ప్రయత్నం ఫలించిందది. ఇదే అంశం ఇతర రాష్ట్రాలలోనూ కసి వచ్చేలా చూసారు. ఇక . మధ్యప్రదేశ్‌లో 'ఎంపీ కే మన్ మే మోదీ పేరుతో సాగిన ప్రచారంతో పాటు మారింది. రాజస్థాన్‌లో కాంగ్రెస్ 'జనాకర్షణ' పథకాలను తిప్పికొడుతూ 'కులం' మాటున ఆ పార్టీ నేతలు వ్యక్తిగత ఆశయాలను నెరవేర్చుకోవాలని చూస్తున్నారంటూ చేసిన ప్రచారం పార్టీకి కలసి వచ్చి, అధికారాన్ని కమల నాథుల వశం చేసేలా చేసింది . ఇది కచ్చితంగా మోడీ విజయమే.

## అమిత్ షా:



2014 లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో బీజేపీ విజయం సాధించడంతోనే 'మాస్టర్ స్ట్రాటజిస్ట్' అనే ట్యాగ్‌ని సంపాదించుకున్న అమిత్ షా తాజాగా జరిగిన ఎంపీ, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలలో తన మార్కు ప్రచారంతో అక్కడ బిజెపి వేనూళ్లురుకుని గెలుపు వైపు పరుగగులు పెట్టించారనే చెప్పాలి. సంప్రదాయబద్ధంగా పార్టీని నడపటం ఇన్నాళ్లు జరిగితే షా మాత్రం రాజస్థాన్‌కు బదులుఎంపీ, ఛత్తీస్‌గఢ్ రెండు రాష్ట్రాలను ఎంచుకుని ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్‌లో తనదైన ప్రణాళిక ఓ పాటు కేడర్‌ని ఉత్సాహపరుస్తూ , ధైర్యాన్ని పెంపొందించడం తోపాటు స్థానిక ప్రముఖులకు 'పార్టీకే మొదటి స్థానం' అనే సందేశం పంపి విజయాలను అందుకున్నారు. దీంతో బీజేపీ కి 2024 లోక్‌సభ ప్రచారాన్ని ఎవరు నిర్వహిస్తారనే సందేహాన్ని ఆయన విజయం తొలగించిందనే చెప్పాలి.

## శివరాజ్ సింగ్ చౌహాన్:



మధ్య ప్రదేశ్ ఎన్నికలలో తనని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించక పోయినా గతంలో తన సారధ్యంలో మంచి మౌలిక సదుపాయాలతో రాష్ట్రాన్ని వ్యవసాయ శక్తి కేంద్రంగా మార్చడం వెనుక జరిగిన కృషిని ఎన్నికల ప్రచార సభలలో ప్రధానంగా పేర్కొంటూ రైతుల విశ్వాసం చూరగనేలా పార్టీని నడిపించారు. 'లోకప్రియ మరియు కర్మత్ (ప్రసిద్ధ మరియు శ్రద్ధగల)' ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రి తో ప్రశంసలు పొందిన రోజునే ఆతనే ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేల్చినట్టయ్యింది. దీనికి తోడు 'లడ్లీ బెహనా' కార్యక్రమాలు ఫలితంగా మహిళల్లో ఆదరణ విజయంలో ముఖ్యమైన అంశంగా మారిపోయింది.. ఫలితంగా పార్టీలో అతని ప్రత్యర్థులకు దెబ్బ తగిలి ఆయనను సీఎం కుర్చీలో కూర్చోబెట్టే అవకాశం పెంచుకుని విజయాన్ని అందుకున్నారు.

## జేపి నడ్డా:



పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికల ప్రాచరం అన్ని రాష్ట్రాలలో చేస్తున్న రాజస్థాన్‌లో ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా ఆ రాష్ట్రానిఇ ప్రాధాన్యత ఇస్తు ప్రచారం ఎక్కువ చేసారు. అక్కడ తిరిగే డోర్ ప్యాటర్న్ ఉన్నప్పటికీ, ఫ్యాక్షన్ వైషమ్యాలు తో పాటు అశోక్ గెహ్లాట్ యొక్క బలమైన ప్రజాదరణ కారణంగా బిఏపి పెద్ద సవాలును ఎదుర్కొందటుందని అంతా అనుకున్నా. తనదైన ప్రసంగాలతో గొడవలు విధ్వంసానికి దారితీయకుండా చూసుకుంటూ, ప్రభుత్వ వ్యతిరేకతను పెంచుతూ ఓట్ల రూపంలో మలచి ఈవిఎంల దరిచేర్చడంలో సక్సెస్ అయ్యారు. ఎవరు కాదు కూడదన్నా నడ్డా వ్యూహాలకు తోడుగా స్థినక నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ సాగిన ప్రచారం రాజస్థాన్‌లో బిజేపికి అధికారం దక్కేలా చేసిందనటంతో సందేహం లేదు.

## వసుంధర రాజే:



భాజపా నుంచి రెండు పర్యాయాలు సీఎంగా ఉన్న ఆమెను మరోమారు సిఎంని చేసే అవకాశాలున్నట్టు ప్రాచరం జరిగినా మోడీ అమిత్‌షాలు 'సమిష్టి నాయకత్వం' పేరుతో ఆమెను కాస్త పక్కకు పెట్టినా ఆమె తన మార్కు చూపి జనంలోకి చోచ్చుకు పోయారు. ఎన్నకిల సందర్భంగా జరిగిన ర్యాలీలలో ఆమె జనాలను ఆకట్టుకునే తీరు చూసిన వారికి అత్యంత ప్రజాదరణ పొందిన రాజస్థాన్ బిజెపి నాయకురాలిగా కనిపించింది. పార్టీ గెలుపులో వసుంధర భాస్వామ్యం గుర్తించిన పార్టీ పెద్దలు ఆమె మూడవసారి సిఎంగా ఉండాలంటూ వాదనను వినిపిస్తున్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆమె పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటంపై కాస్త వినిపిస్తున్నారు ఇప్పటికిప్పుడు బిజెపి కొత్త నాయకత్వం ని ప్రోత్సహించే పరిస్థితి లేకపోవటంతో ప్రజలు ఆమె వెంట ఉన్నారన్న భావన ఉండటంతో అధిష్టానం ఆమెకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోఏని పరిస్థితితో ఆమె విజేతనే.

## జ్యోతిరాదిత్య సింధియా:



2020లో కమల్ నాథ్ ప్రభుత్వ పతనానికి ప్రధాన బాధ్యుడైన జ్యోతిరాదిత్య సింధియా గ్వాలియర్- చంబల్ ప్రాంతంలో బిజెపి పనితీరు మరింత మెరుగు పరిచేలా ప్రయత్నించారు. అక్కడ ఉన్న చాలా మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తనతో పాటు కాషాయ దళంలో చేర్పించడంలో సక్సెస్ అనుభవించాడు. ప్రధానంగా కాంగ్రెస్ నాయకురాలు. ప్రియాంక గాంధీ కి సన్నిహితుడగా ఉంటూ ఊహించని విధంగా కాంగ్రెస్‌కి దెబ్బతీసిని సిందియా ఎన్నికలలో తనదైన ప్రసంగాలతో ఓటర్లను ప్రభావితం చేసాడు. ఇప్పుడు ముఖ్యమంత్రి పదవికి అభ్యర్థిగా పరిగణించబడటం కూడా గాంధీ కుటుంబానికి ఇబ్బందే. అయినా వారి మద్దతు కూడా ఉంటుందని రాజకీయ విశ్లేషకుల భావన. ఇది ఒ విధంగా సింధియా విజయమే.


# పరాజితులు

## రాహుల్ గాంధీ/ప్రియాంక గాంధీ వాద్రా:



గుజరాత్ మరియు హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో రాహుల్ ప్రచారం కర్నాటకంలో పూర్తి స్థాయిలెఓ పలించి అధికారం అప్పగించేలా చేసింది. దీంతో కాంగ్రెస్ తన మార్కు ఓటర్ల ని విస్తరణకు ఉసయోగపడించదనే చెప్పాలి. అయితే స్థానిక కాంగ్రెస్ నేతల ప్రభావంతోనే కన్నడ నాట భారీ విజయాన్ని అందుకున్నారు. ఇక రాహుల్ కు తోడుగా ప్రియాంక గాంధీ కూడా ఈ ఎన్నికలలో కాంగ్రెస్‌కు ప్రధాన ఘప్రచారకులుగా ఉన్నారు, ద్రవ్యోల్బణం మరియు నిరుద్యోగంపై ప్రధాని మోడీని లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ప్రజాదరణ పొందిన ట్టు కనిపించిందది. వాగ్దానాల సంఖ్య ఫ్లెకకుంటునే కొత్త 'కుల గణన' థీమ్‌ను ప్రచారం చేస్తూ అటు అదానీ గ్రూప్‌కు మోడీ చేకూరుస్తున్న లభ్యతపైనా ఆరోపణ చేస్తూ తోబుట్టువులు ఇద్దరూ డజన్ల కొద్దీ ర్యాలీలలో ప్రసంగించారు, కానీ వారు తెలంగాణ మినహా మిగిలిన మూడు రాష్ట్రాలలో పరాజిత పార్టీగా కాంగ్రెస్‌ని నిలబడటంతో రాహుల్ భారత్ జోడో యాత్ర ప్రభావంపైనా సందేహాలు లేవనెత్తినట్టయ్యింది.

## భూపేష్ బఘేల్:



చత్తీస్‌గడ్‌లో దూకుడు రాజకీయ నాయకుడుగా పేరున్న భూపేష్ బాఘెల్ తన ఐదేళ్ల అధికారంలో కాంగ్రెస్‌ను రైతుల పక్షపాతిగా చేస్తూ అనే కసంక్షేమ కార్యక్రమాలు అందించాడు. రైతులను తన ఓటరుగా పెద్ద ఎత్తున ప్రచారం చేసినా ఎందుకనో పలితం ఇవ్వలేదు. దీనికితోడు తన పదవీకాలంలో సహచర నేత టిఎస్ సింగ్ డియోతో జరిపిన ఆధిపత్య పోరు ఆతని లో కాసింత ఆత్మ విశ్వాసం దెబ్బతినేలా చేసిందనే చెప్పాలి. ఆపై కేంద్ర పెద్దలు రాష్ట్రానికి వచ్చినప్పుడల్లా చేస్తున్న అవినీతి ఆరోపణలను ధీటుగా ఎదుర్కొనలేకపోవటం మైనస్‌గా మారింది. గత రెండేళ్లలో తన సొంత వ్యూహంపై నడిచి చాలా మంది నేతలను దూరం చేసుకోవటం కూడా పార్టీకి, ఆతనికి నష్టం జరిగింది. ఇది చివరకి ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పేలవ ప్రదర్శనతో ముగించాల్సిన పరిస్థితి రావటంతో భూపేష్ బాఘెల్ పరాజితుగా నిలపింది.

## కమల్ నాథ్/దిగ్విజయ సింగ్:





మధ్యప్రదేశ్ లో 2020 తిరుగుబాటు తర్వాత తన ప్రభుత్వాన్ని పడగొట్టినా తను మాత్రం భోపాల్‌లోనే ఉండి, కాంగ్రెస్ ప్రచారాన్ని ముమ్మరం చేసారు. అయితే ఆయన అత్యుత్సాహం ఇతర నేతలకు ప్రాధాన్యత ఇవ్వని తీరు, ప్రచారంలో ఎవరిని పట్టించుకోక పోవటం గెలవడానికి అవకాశాలున్నా చెడు చేసాయి. దీనితోడు అధికార వ్యతిరేకత అభ్యర్థి ఎంపిక , పార్టీ వ్యూహాన్ని అంగీకరించడానికి నిరాకరించడం ఇలా పర్టీని ఇబ్బంది ఎట్టాయి. అలాగే ట్రబుల్‌షూటర్‌గా ఉన్న దిగ్విజయ్ సింగ్ సైతం ఇక్కడ బాధ్యతలు స్వీకరించిన పార్టీ నిలబడక పోవడం ఆశ్చర్యకరం. కేవలం పోల్ మేనేజ్ మెంటు ద్వారా అధికారం అందేసుకుంటామన్న దిగ్విజయ్ వ్యూహాలు ఫలించలేదు సరికదా... ఎన్నికల నాటికి కమల్‌నాథ్‌తో వైరాన్ని తెచ్చి పెట్టాయి. ఇవేఎన్నికలలో ప్రచారం చేసుకునేందుకు ఇతరుకు ప్రధాన అస్త్రాలుగా మారిపోయాయి. అభ్యర్థులకు తగిన వ్యూహం రచిస్తనంటూ ఆత్మసంతృప్తి దో చెప్పుకునే దిగ్విజయ్ ఈసారి కూడా తన ఘనీభవించిన ఆలోచనలు మాత్ర చేసారు మినహా వాస్తవాలతో పార్టీలో జరుగుతున్న లోపాలను గుర్తించడంలో విఫలమయ్యారినే చెప్పాలి.

## అశోక్ గెహ్లాట్:



ఈ కాంగ్రెస్ నాయకుడు, ప్రతి ఐదేళ్లకోసారి ప్రభుత్వాలను గద్దె దించే రాజస్థాన్ సంప్రదాయాన్ని బద్నాం చేస్తానంటూ ప్రచారం సాగించారు. అయితే 'జాదూగర్ (మాంత్రికుడు)' గా పిలవబడే ఈనేత , 'మెహెంగాయ్ రాహత్' మరియు '7 హామీల' వాగ్దానాలు అధికార వ్యతిరేకతను అడ్డుకోలేక పోయారు. ఆపై బిజేపి మతతత్వ ం మట్టుపెట్టడతా నంటూ ప్రచారం అతనిని మ్యాచ్‌లో గెలిపించలేదు సరికదా ఓటమిని అడ్డుకోలేక పోయింది. పైగా సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఇవ్వాలంటూ గెహ్లాట్ పట్టుబట్టడం పార్టీలో తీవ్రమైన చర్చ జరిగి యుద్ధంలో కాంగ్రెస్ ఓడిపోయేలా చేసేందుకు బాధ్యుడు గెహ్లాట్ నిజంగా పరాజితుడే.

## సచిన్ పైలట్:



తూర్పు రాజస్థాన్ మరియు ఇతర స్థానాల్లో పర్యటించిన యువ కాంగ్రెస్ నాయకుడు గా సచిన్ పైలెట్ కాంగ్రెస్ పార్టీలో తన అదృష్టాన్ని పెంచుకోవటంతో పాటు ఛాంపియన్ ప్రచారకర్తగా మారారు. అయితే ఇతర రాష్ట్రాలలో ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉన్నా, అందుకు తగిన పరిస్థితి ఉన్నా ప్రచారం మందకొడిగా సాగించారు. దీంతో ఇతర జనాభాతో పాటు గుజ్జర్ మరియు యువత ఓట్లను అతను బట్వాడా చేయగలడా అనే దానిపై అందరి దృష్టి ఇప్పుడు ఉంది. ఫలితాలు సాధించడంలో విఫలమైన సచిన్ ఓ విధంగా పరిజితుల జాబితాలో చేరిపోయాడు.

ఈ నెల 7వ తేదీన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసేందుకు మార్గం సుగమం అయింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని ఎంపిక చేసినట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ మంగళవారం సాయంత్రం అధికారికంగా ప్రకటించారు. అదే విధంగా పార్టీలో అత్యంత సీనియర్ నేతలైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు వంటి సీనియర్లకు సంబంధించిన పదవులపై కాంగ్రెస్ హై కమాండ్ స్పష్టతకు వచ్చింది. దీంతో నెలకొన్న వివాదం సద్దుమణిగింది. సీనియర్లకు ఏఐసీసీ నాయకులు ముఖ్యమంత్రి పదవి విషయంలో నచ్చ చెప్పారు అధిష్టాన వర్గం ప్రతిపాదనలకు సీనియర్లు కూడా సానుకూలంగా స్పందించడంతో కథ సుఖాంతమైంది.

## రాజకీయ జీవితం

| | |
|---|---|
| పూర్తి పేరు | : అనుముల రేవంత్ రెడ్డి |
| పుట్టిన తేదీ | : 08-11-1969 |
| పుట్టిన ప్రాంతం | : కొండారెడ్డి పల్లి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా |
| విద్య | : ఏవీ కళాశాల (ఉస్మానియా యూనివర్సిటీ) |
| వృత్తి | : వ్యవసాయం, రాజకీయాలు |
| తండ్రి పేరు | : దివంగత అనుముల నరసింహా రెడ్డి |
| తల్లి పేరు | : ఎనుముల రామచంద్రమ్మ |
| భార్య పేరు | : గీతా |
| సంతానం | : కుమార్తె |

- 1992 విద్యార్థిగా ఉన్న సమయంలో ఆయన అఖిల భారత విద్యార్థి పరిషత్‌లో చేరారు.
- 2006లో మిడ్జిల్ మండలం జడ్పీటీసి సభ్యుడుగా విజయం సాధించారు.
- 2007లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో మహబూబ్ నగర్ స్థానికసంస్థల స్థానం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యాడు.
- 2007 తెలుగుదేశం పార్టీలో చేరారు.
- 2009లో తెలుగుదేశం పార్టీ నుండి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ పోటీచేసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ సభ్యుడు రావులపల్లి గురునాథ్ రెడ్డిపై విజయం.
- 2014 కొడంగల్ నుంచి మరోమారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గురునాథ్ రెడ్డిపై గెలిచి రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు.
- 2014-17 మధ్య టీడీఎల్పీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్నాడు.
- 2015 ఒక శూలశోధన ఆపరేషన్లో దొరికిపోవటంతో ఏసీబీ అధికారులు రేవంత్ రెడ్డిని అరెస్టు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాల్సిందిగా ఆంగ్లో-ఇండియన్ నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు డబ్బులివ్వజూపారన్నది రేవంత్ రెడ్డిపై ఉన్న ఆరోపణ. జూన్ 30 నాడు తెలంగాణ హైకోర్టు ఆయనకు షరతులతో కూడిన బెయిలును మంజూరు చేసింది. బెయిలు నిబంధనల ప్రకారం ఏసీబీ అనుమతులు లేకుండా ఆయన హైదరాబాద్ నగరాన్ని దాటరాదు.
- 2017 అక్టోబరులో టిడిపికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాడు.
- 2018 తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ముగ్గురు వర్కింగ్ ప్రెసిడెంట్లలో ఒకరిగా ఆయన నియమితులయ్యారు.
- 2018 డిసెంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుండి పోటీ చేసి ఓటమిపాలయ్యాడు.
- 2019 మేలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరవున మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఎంపీగా గెలిచాడు
- 2021 జూన్ 26న తెలంగాణ పీసీసీ అధ్యక్ష్యుడిగా జాతీయ కాంగ్రెస్ పార్టీ నియమించింది.
- 2021 జూలై 7న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మాణిక్యం ఠాగూర్ సమక్షంలో టీపీసీసీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేశారు.



# సిఎం పీఠంపై రేవంత్‌రెడ్డి

### అధికారికంగా ప్రకటించిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్

● ఢిల్లీలో ఉన్నత స్థాయిలో అగ్రనేతల భేటీలు ● మంత్రివర్గ కూర్పుపై చర్చ ● సీనియర్లకు కీలక పదవులు ● ముఖ్యమంత్రి పీఠం విషయంలో సీనియర్లను ఒప్పించిన మల్లికార్జున ఖర్గే ● మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శివకుమార్ , మాణిక్ రావ్ ఠాక్రేలతో విడివిడిగా భేటీలు ● ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగనున్న రేవంత్ రెడ్డి ● కర్ణాటక భయంతో రెండున్నర ఏళ్ల ప్రతిపాదనకు రాహుల్ గాంధీ తిరస్కరణ ● డిసెంబర్ 7న గురువారం ప్రమాణ స్వీకారం! ● తరలిరానున్న రాహుల్ గాంధీ, ప్రియాంక వంటి అగ్రనేతలు



## రాహుల్, ప్రియాంక రాక

ఇదిలా ఉండగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వంటి దిగ్గజ నేతలు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. దీనికి సంబంధించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. నాటకలో కూడా ప్రమాణస్వీకారం ఉత్సవానికి ప్రియాంక గాంధీ రాహుల్ గాంధీ వచ్చారు. తెలంగాణ కూడా ఈ ఇరువురు రానున్నారు.



## కాంగ్రెస్ అగ్ర నేతలకు రేవంత్ కృతజ్ఞతలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ అధ్యక్షుడు గా నియమించినందుకు కొడంగల్ ఎమ్మెల్యే, టీపీసీసీ అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఏఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్రావు ఠాక్రే, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సీఎం ప్రమాణస్వీకారం సందర్భంగా ఏఐసిసి అగ్ర నేతలను వ్యక్తిగతంగా కలిసి రేవంత్ రెడ్డి ఆహ్వానించినట్లు సమాచారం.

## ఆసక్తికర అంశాలు

రెండు అసెంబ్లీ ఎన్నికలలో వేర్వేరు అఫిడవిట్ల కారణంగా రేవంత్ రెడ్డి ఒక్కసారిగా వార్తల్లోకి ఎక్కారు. 2009 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో ఆయన తన ఆస్తులు రూ. 3.6 కోట్లు గానూ, రూ. 73 లక్షల వరకు అప్పులు ఉన్నట్లు అఫిడవిట్లో చూపారు. అయిదేళ్ల తర్వాత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన తన ఆస్తుల విలువ రూ. 13.12 కోట్లు గానూ, అప్పులు రూ. 3.3 కోట్ల వరకు ఉన్నట్లు తెలిపారు. అంటే కేవలం అయిదేళ్లలోనే ఆయన ఆస్తులు 4 రెట్ల వరకు పెరిగాయన్న మాట. ఒక శూలశోధన ఆపరేషన్లో దొరికినందుకు గానూ అవినీతి వ్యతిరేకం విభాగం పోలీసులు 2015 మేలో ఆయనను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. రెండు నెలల తర్వాత ఆయన బెయిల్పై విడుదల అయ్యారు. బెయిలు షరతుల ప్రకారం ఏసీబీ అనుమతులు లేకుండా ఆయన హైదరాబాద్ నగరాన్ని దాటరాదు.

## బిజీగా శివకుమార్

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల్లో కీలకంగా మారిన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి శివ కుమార్ హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసేదాకా ఆయన తెలంగాణ పార్టీ నాయకత్వానికి అందుబాటులో ఉంటారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని పార్టీ అధిష్టాన వర్గానికి చేరవేయడంలో శివకుమార్ దే కీలక భూమిక. శివకుమార్ నివేదిక ఆధారంగానే అధిష్టాన వర్గం కూడా కీలకమైన నిర్ణయాలను తీసుకుంది.



## అప్రతిహత ప్రస్థానం

### తెలంగాణ రాజకీయాల్లో రేవంత్ రెడ్డి దూకుడు

### డైనమిక్ లీడర్‌గా గుర్తింపు

### ఇక తెలంగాణ సీఎం గా చెరగని ముద్ర

### హైకమాండ్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపిన రేవంత్ రెడ్డి

### కాంగ్రెస్ పెద్దలను ఆహ్వానించేందుకు ఢిల్లీ పయనం

ఈనెల ఏడవ తేదీన గురువారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న రేవంత్ రెడ్డి రాజకీయాలలో ప్రవేశించిన అనతి కాలంలోనే అప్రతిహత ప్రస్థానాన్ని కొనసాగించారు. తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. తక్కువ వయసులో వివిధ పదవులలో రాణించి చివరకు ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడం ద్వారా రికార్డు సృష్టించారు. 1969 నవంబరు 8న నాగర్కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లి గ్రామంలో రేవంత్ రెడ్డి జన్మించారు. 2006లో తన 36వ ఏట మిడ్జిల్ మండలం జడ్పీటీసి సభ్యుడుగా విజయం విజయం సాధించారు. 2007లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా స్వతంత్ర్యంగా ఎన్నికయ్యారు.





## రేవంత్ రెడ్డికి నందమూరి బాలకృష్ణ అభినందనలు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న ఎనుముల రేవంత్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ నేత, సినీ హీరో నందమూరి బాలకృష్ణ శుభాకాంక్షలు తెలియ చేశారు. ప్రజా సేవ పరమావధిగా రాజకీయాల్లో అంచెలంచెలుగా రేవంత్ రెడ్డి ఎదిగారన్నారు. తెలంగాణ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆకాంక్షను నేరవేర్చాలని మరియు అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధిపదంగా ముందుకు పోవాలని ఆశిస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు. మీ పాలన మార్క్‌తో తెలంగాణ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలువుతున్నాననీ బాలకృష్ణ పేర్కొన్నారు.



# కాలర్ ఎగరేసుకుని థియేటర్ నుంచి బయటకు వస్తారు.. నితిన్

నితిన్ , శ్రీలీల జంటగా నటించిన చిత్రం ఎక్స్‌ట్రారినరీ మ్యాన్. ఈ సినిమాకు వక్కంతం వంశీ దర్శకుడు. శ్రేష్ట్ మూవీస్, రుచిర ఎంటర్‌టైన్మెంట్స్, ఆదిత్య ఎంటర్‌టైన్మెంట్ మూవీస్ బ్యానర్ల మీద ఎన్ సుధాకర్ రెడ్డి, నిఖితా రెడ్డి నిర్మించారు. రాజ్ కుమార్ ఆకెళ్ల సమర్పకులుగా వ్యవహరించారు. ఈ మూవీ డిసెంబర్ 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ను నిర్వహించారు. ఈ ఈవెంట్లో హీరో నితిన్ మాట్లాడుతూ.. ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్ సినిమా నాకు చాలా స్పెషల్. ఇంత వరకు నేను ఇలాంటి కారెక్టర్ చేయలేదు. ఇలాంటి పాత్రను నాకు ఇచ్చిన దర్శకుడు వక్కంతం వంశీకి థాంక్స్. ఖ్యాతీ, రిత్విక్ పాత్రలతో ప్రేమలో పడతారు. ప్రతీ పాత్రకు ఇందులో చాలా ప్రాముఖ్యత ఉంటుంది. రాజశేఖర్ గారు చేసిన మగాడు సినిమాతో మా నాన్న డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఆ సినిమా హిట్ అయింది కాబట్టే మా నాన్న ఈ ఇండస్ట్రీలో ఉన్నారు.. ఆయన ఇండస్ట్రీలో ఉన్నారు కాబట్టే నేను హీరోగా ఉన్నాను. ఇలా మళ్లీ మీరు నా సినిమాలో ఇలా స్పెషల్ రోల్ చేసినందుకు థాంక్స్. ఆయన లేకపోతే ఈ సినిమా లేదు. హ్యారిస్ జైరాజ్ గారు మంచి పాటలు ఇచ్చారు. ఆర్ఆర్ చాలా కొత్తగా ఉంటుంది. మా డీఓపీ యువరాజ్‌తో మూడు సినిమాలు చేశాను. నన్ను ఎలా చూపించాలో ఆయనకు తెలుసు. శ్రీలీల ఎంత బిజీగా ఉన్నా కూడా మాకు అవసరమైనప్పుడు డేట్స్ ఇచ్చారు. సినిమాలో నేను ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్ కానీ.. రియల్ లఫ్‌లో శ్రీలీల ఎక్స్‌ట్రార్డినరీ వుమెన్. నాకు, నా దర్శకుడికి ఈ సినిమా చాలా ముఖ్యం. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలి. నిర్మాతలకు లాభాలు రావాలి. సినిమాను చూసి నా ఫ్యాన్స్, ప్రేక్షకులు అంతా కాలర్ ఎగరేసుకుని థియేటర్ నుంచి బయటకు వస్తారు. డిసెంబర్ 8న గట్టిగా కొట్టబోతోన్నామని అన్నారు.


శ్రీలీల మాట్లాడుతూ.. ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్ సినిమా డిసెంబర్ 8న రాబోతోంది. మా పాటలు, టీజర్, ట్రైలర్‌ను అందరూ ఎంజాయ్ చేశారు. సినిమాను కూడా అంతే ఎంజాయ్ చేస్తారు. ఇంత మంచి పాత్రను నాకు ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. డేంజర్ పిల్ల సాంగ్ షూట్ టైంలో ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ గురించి మాట్లాడుకున్నాం. సినిమా చాలా బాగా వచ్చింది. నితిన్ చాలా మంచి వ్యక్తి. ప్రతీ పాత్రకు ఇందులో ప్రాధాన్యం ఉంటుంది. హ్యారీస్ జైరాజ్ సంగీతం నాకు చాలా ఇష్టం. ఈ సినిమా అందరినీ నవ్విస్తుంది. అందరూ థియేటర్లో చూడండి అని అన్నారు.

నిర్మాత నిఖితా రెడ్డి మాట్లాడుతూ.. డిసెంబర్ 8న సూపర్ డూపర్ హిట్ సినిమా వస్తుంది. ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్ సూపర్ హిట్ కాబోతోంది. అందరూ థియేటర్‌లో చూడండి అని అన్నారు.

రాజశేఖర్ మాట్లాడుతూ.. నన్ను ఒకసారి సడెన్‌గా పిలిచారు. ఈ కథ చెప్పారు. నన్ను కన్విన్స్ చేశారు. స్పెషల్ అప్పియరెన్స్ పాత్రను చేశాను. నాకు నచ్చింది. బాగుందని చేశాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలు, నితిన్‌కు థాంక్స్. జీవిత చెబితే నేను వింటాను అని అంతా అనుకుంటారు. కానీ నేను చెప్పిందే జీవిత వింటుంది. ఆమె నా మంచికే చెబుతుంటుంది కాబట్టి ఏం చెప్పినా నేను వింటాను. తెరపై జాలీగా, ఆకతాయిగా నటిస్తారు కదా? సెట్‌లోనూ అలానే ఉంటారని అనుకున్నాను. కానీ సెట్స్ మీద హీరోగా, నిర్మాతగా ఎంతో బాధ్యతతో ఉండేవారు. దర్శకుడు నన్ను బాగా చూపించారు అని అన్నారు.

# ఈగల్ పాట విడుదల

మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఈగల్. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్రం 2024లో విడుదలవుతున్న భారీ అంచనాలున్న సినిమాల్లో ఒకటి. టీజర్ విడుదలైన తర్వాత క్రేజ్ నెక్స్‌ట్ లెవల్ కి చేరుకుంది. ఇప్పుడు మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్ ప్రారంభించారు.



గ్రామీణ పండుగ వేడుకలు జరుపుకుంటున్న గ్రామస్థులతో కూడిన రూరల్ బ్యాక్ డ్రాప్ లో ఆడు మచ్చా పాటని ఊరా మాస్ అంథమ్ గా కంపోజ్ చేశారు దావ్జాంద్. రవితేజ తన గెటప్, డ్రెస్సింగ్ స్టైల్ పరంగా విభిన్నంగా, మాస్‌గా కనిపించారు. నల్ల చొక్కా, ధోతీ ధరించి, మెడలో రుద్రక్ష మాలతో పూర్తిగా కొత్త అవతార్ లో ఆకట్టుకున్నారు. దావ్జాంద్ అన్ని మాస్ ఎలిమెంట్స్ తో, పక్కా థియేటర్ సాంగ్ను రూపొందించారు. ఈ ట్యూన్ లైవ్ ఇండియన్ పెర్కషన్స్, ఫ్లూట్స్, పేపర్ హార్న్స్ తో సాంగ్ ప్రోగ్రామింగ్ ఎక్స్‌ట్రార్డినరీగా వుంది. రెండిషన్ లోకల్ ఫ్లేవర్ తో అద్భుతంగా అలరించింది. కల్యాణ చక్రవర్తి మాస్ ను ఆకట్టుకునే సాహిత్యాన్ని రాశారు. రాహుల్ సిప్లిగంజ్ ఎనర్జిటిక్ వాయిస్ తో లైవ్లీ గా పాటని ఆలపించారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. రవితేజ తన అద్భుతమైన డ్యాన్స్ మూవ్స్‌తో పాటలోని ఎనర్జీని నెక్స్‌ట్ లెవల్ కి తీసుకెళ్ళారు. ఈ పాట అభిమానులకు కన్నుల పండగలా ఆకట్టుకుంది. ఈ సినిమాలో రవితేజ మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తుండగా, కావ్య థాపర్ మరో కథానాయిక. నవదీప్, మధుబాల ఇతర ముఖ్య తారాగణంఈ సినిమాలో రవితేజ మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తుండగా, కావ్య థాపర్ మరో కథానాయిక. నవదీప్, మధుబాల ఇతర ముఖ్య తారాగణం.

# హాయ్ నాన్న ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి పంచుతుంది



నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ హాయ్‌నాన్న. వైర ఎంటర్ టైన్మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్ గా రూపొందిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శ కునిగా పరిచయం అవుతున్నారు. ఇందులో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, శ్రుతి హాసన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బేబీ కియారా ఖన్నా మరో కీలక పాత్రలో కనిపించ నుంది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై భారీ అంచనాలని పెంచాయి. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న హాయ్ నాన్న డిసెంబర్ 7న గ్రాండ్‌గా విడుదలౌతుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సెన్సేషనల్ సూపర్ హిట్ ఆడియో అందించిన స్టార్ కంపోజర్ హేషమ్ అబ్దుల్ వహాబ్ 'హాయ్ నాన్న' విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. తెలుగులో చేయడం చాలా ఆనందంగా వుంది. అయితే ఇంకా చాలా నేర్చుకోవాలి. ప్రతి సినిమా ఒక పరీక్షే. ప్రతి సినిమా ఒక లెర్నింగ్ ఎక్స్ పీరియన్స్. ఇంకా కొత్తగా ఎక్స్ ఫ్లోర్ చేయాలి. హాయ్ నాన్న చిత్రం నన్ను నేను ఎక్స్ ఫ్లోర్ చేసుకోవడానికి తోడ్పడింది. ఇది కేవలం సంగీత దర్శకుడే కాదు.. దర్శ కుడు, రచయిత, ఎడిటర్.. అలా అందరూ కొత్తదనం ఎలా చూపించాలనే విషయంపైనే దృష్టి పెడ తారు. ఒక అమ్మాయి, అబ్బాయి మధ్య ప్రేమ ఒకేలా వుంటుంది. ఒకరు ప్రేమను అంగీకరించ డం, మరొకరు తిరస్కరించడం, మనస్పర్థలు రావడం, విడిపోవడం, మళ్ళీ కలవడం ఇలాంటి పరిస్థుతులే వుంటాయి. అయితే ఆ కథని ఎంత యూనిక్‌గా చెబుతున్నామనేది ఇక్కడ ముఖ్యం. కాదల్, రోజా, ముంబై, ఓకే బంగారం.. ఇలా ఈ చిత్రాల థీమ్స్ సిమిలర్‌గా ఉండొచ్చు. అయితే దర్శకుడు ఆ కథని ఎలా చెప్పారనే దానిపైనే వైవిధ్యం ఆధారపడి వుంటుంది. సంగీతం కూడా అలానే వుంటుంది. ప్రేమ పాటల్ని విన్నప్పుడు ఒకే ఎమోషన్ వుంటుంది. హాయిగా, రొమాంటిక్ గా ఫీలౌతాం. అయితే ఆ పాట ఎవరు పాడారు, అక్కడ ఎలాంటి సాహిత్యం, సందర్భం వుందనేది కొత్త క్రియేషన్ తీసుకొస్తుంది. కథలో ఒక పెద్ద పార్టీ సాంగ్ వుంది. ఆ విజువల్స్ మ్యాచ్ చేసే ఎనర్జిటిక్ నెంబర్ కావాలి. ఆ ఎనర్జీని పట్టుకోవడానికి కొంత సమయం పట్టింది. ఒక ట్యూన్ రికార్డ్ చేసి శౌర్యవ్ కి సెండ్ చేశాను. అది ఆయనకి చాలా నచ్చింది. మనకి కావాల్సిన ఎనర్జీ ఇదే అన్నారు. ఈ పాటని ధ్రువ్ తో పాడించాలానే ఆలోచన శౌర్యవ్ దే. అలాగే శ్రుతి హసన్ గారు కూడా అద్భుతంగా పాడారు. సహజంగానే ఒక పదంతో పాటలోకి వెళ్ళడం నాకు ఇష్టం. ఇందులో అమ్మాడి పాట చేసినప్పుడు కూడా ముందు.. ఆ పదంపైనే దృాష్టి పెట్టాను. లిరిక్స్ రైటర్స్ కి ప్రత్యేకంగా అడిగాను. అలాగే గాజుబొమ్మ, సమయమా పాటలు కూడా పదాలతోనే ముందుగా హత్తుకుంటాయి. అందరికి తెలిసిన, సహజంగా వాడుకలో వున్న ఇలాంటి పదాలతో వున్న పాటలు ఎక్కువ కాలం నిలుస్తాయని భావిస్తాను. ఇది పూర్తిగా దర్శకుడు చేతిలో వుంటుంది. హాయ్ నాన్న సినిమా గురించి చెప్పాలంటే.. లాస్ట్ వీక్ వర్క్ పూర్తి చేసినప్పటికీ ఇంకా ఈ సినిమా హ్యాంగోవర్ లోనే వున్నాను. దర్శకుడు శౌర్యవ్ పాటల్ని అద్భుతంగా ప్రజంట్ చేశారు. సినిమా చూసినప్పుడు నేనే సర్ప్రైజ్ అయ్యాను. పల్లవి ఒక చోట, చరణం మనకు సర్ ప్రైజ్ ఇచ్చేలా మరోచోట చాలా అద్భుతంగా కుదిర్చారు. సమయమా పాట శైలి చాలా భిన్నంగా వుంటుంది. గాజు బొమ్మ పాటలో రెండు చరణాలు వుంటాయి. శౌర్యవ్ రెండు ఫార్మెట్స్ ని చాలా చక్కగా చూపించారు. ఇందులో ప్రతి పాటకు ప్రాముఖ్యత వుంటుంది. మ్యూజిక్ పరంగా అందుబాటులో వున్న అడ్వాన్స్ టెక్నాలజీ ని యూజ్ చేశాం.

# బర్త్ డే విషెస్ టు టాలీవుడ్ మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ నేహా శెట్టి

అందంతో పాటు తన నటనతో ప్రేక్షకుల్ని మెప్పిస్తోంది యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ నేహాశెట్టి. డీజే టిల్లు సినిమాతో టాలీవుడ్‌లో సూపర్ హిట్ అందుకుంది. ఈ సినిమాలో రాధికగా నేహా శెట్టి పర్ ఫార్మెన్స్ ఆడియెన్స్ ను ఆకట్టుకుంది. డీజే టిల్లు సక్సెస్ ను తన తర్వాత సినిమాలు బెదురులంక 2012, రూల్స్ రంజన్‌తో కొనసాగించింది నేహా శెట్టి. రూల్స్ రంజన్ సినిమాలో సమ్మోహనుడా సాంగ్ ఛాట్ బస్టర్ అయ్యింది. నేహా శెట్టి డ్యాన్సింగ్ టాలెంట్ చూపించిందీ పాట.

తెలుగులో చేసిన మూడు సినిమాలు వరుసగా హిట్ కావడంతో నేహా శెట్టి మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ గా ఎదిగింది. అందుకే గ్లామర్ ప్లస్ పర్ ఫార్మెన్స్ కు స్కోప్ ఉన్న హీరోయిన్ కావాలనుకునే హీరోస్, డైరెక్టర్స్ నేహా శెట్టినే ప్రిఫర్ చేస్తున్నారు. హీరో విశ్వక్ సేన్ తో కలిసి నేహా శెట్టి నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా త్వరలో రిలీజ్ కు రెడీ అవుతోంది. సితార ఎంటర్ టైన్ మెంట్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాకు కృష్ణ చైతన్య దర్శకత్వం వహిం చారు. ఆడియెన్స్ నుంచి దక్కుతున్న ఆదరణ, టాలీవుడ్ తనపై పెట్టుకున్న నమ్మకంతో క్రేజీ లైనప్ చేసుకుంటోంది నేహా శెట్టి.



# ఉపేంద్ర గాడి అడ్డా సక్సెస్ మీట్

కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో ఎస్. ఎస్. ఎల్.ఎస్. క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మించిన ఉపేంద్ర గాడి అడ్డా చిత్రం సక్సెస్ మీట్ హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఆహ్లాదభరిత వాతావ రణంలో జరిగింది.

ఈ సందర్భంగా చిత్ర నిర్మాత కంచర్ల అచ్యుత రావు మాట్లాడుతూ... మా ఎస్.ఎస్.ఎల్.ఎస్. బ్యానర్‌పై నిర్మించిన ఉపేంద్రగాడి అడ్డా చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఈ బ్యానర్‌పై భవిష్యత్తులో రాబోయే చిత్రాలు కూడా ఖచ్చితంగా కంటెంట్ ప్రధానంగానే ఉంటాయి. కంటెంట్ లేకుండా మేం ప్రేక్షకుల ముందుకు రాము అని ఘంటాపథంగా చెవుతు న్నాను. మా బ్యానర్‌పై వచ్చే ప్రతి సినిమా మెసేజ్ ఓరియెంటెండ్‌గానే ఉంటాయి అని మాట ఇస్తున్నా. మేం నిర్మించే చిత్రాల నుంచి వచ్చే డబ్బులో కొంత భాగాన్ని ఉపకార్ ఛారి టబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలకు వినియోగించాలనే ఆలోచనలో ఉన్నాం. త్వరలోనే సినిమాల ద్వారా వచ్చిన లాభా లను సేవా కార్యక్రమాలకు వినియోగిస్తాం. ఉపేంద్రగాడి అడ్డాను తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల చేయబోతున్నాం. తుఫాన్ పోగానే చెన్నైలో భారీ ఎత్తున ప్రెస్‌మీట్ పెట్టి సినిమాను ప్రమోట్ చేస్తాం. అలాగే హిందీలో విడుదల చేయటానికి హక్కులు అడిగారు. జీఎంఆర్ గ్రూపు వారు. ఇలా చాలా మంది అడుగుతున్నారు. ఈ సినిమా ప్రతి ఊరిలోనూ విడుదలె మేం ఈ సిని మాలో చూపించిన మెసేజ్ అందరికీ చేరాలని నా కోరిక. సినిమాను ఆదరి స్తున్న ప్రేక్షకులకు మరొక్కసారి నా హృాదయపూర్వక ధన్యవాదాలు. మేము తీసిన కంచర్ల సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయబో తున్నాం అని అన్నారు. చిత్ర హీరో ఉపేంద్ర మాట్లా డుతూ...ఈ స్టేజ్‌మీద నేను నిలబ డటానికి కారకులైన అందరికీ పేరు పేరునా నా ధన్యవాదాలు. నేను హీరోగా కెరీర్ స్టార్ట్ చేసినప్పుడు మా నాన్నగారు, ఆయన బృందం అండగా నిలిచారు. నేను హీరోగా ప్రేక్షకులకు డెరెక్టర్ కనెక్ట్‌కావడంతో అందరూ నన్ను గుర్తుపట్టి అభినందిస్తుండడం చాలా సంతోషంగా ఉంది. మీడియా మిత్రులు కూడా రేటింగ్ పరంగా, నటన పరంగా నన్ను, మా సినిమాను మెచ్చుకోవడం హ్యాపీగా ఉంది. ఈ ప్రోత్సాహం నా రాబోయే చిత్రాల్లో నాకు చాలా ఉపయోగపడుతుంది. భవిష్యత్తులో కూడా నటుడిగా నన్ను నేను ప్రూవ్ చేసుకుంటాను. ఈ సక్సెస్ ఈ థ్యాంక్స్‌మీట్ సందర్భంగా మా యూనిట్ అందరికీ థ్యాంక్స్. దర్శకుడు ఆర్యన్ సుభాన్ గారు తాను నాకు ముందు కథ చెప్పిన విధానం బాగా నచ్చింది. దాన్ని తెరమీద ఇంకా అందంగా చూపించారు. ప్రతి టెక్నీషియన్‌కు నా కృతజ్ఞతలు. మేం పడ్డ కష్టానికి ఈ విజయం బూస్టప్ ఇచ్చింది. అందరికీ ధన్యవాదాలు అన్నారు. చిత్ర దర్శ కుడు ఆర్యన్ సుభాన్ ఎస్.కె. మాట్లాడుతూ... ప్రేక్షకులకు కావాల్సిన అం శాలతో పాటు కొంత సందేశాత్మక పాయింట్‌ను కూడా ఇందులో ఆవిష్క రించాం. నిర్మాత, హీరో ,టెక్నీషియన్స్ అందరూ ఫుల్ సపోర్ట్ చేశారు. మా సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదములు అని అన్నారు.




# 15న చేగువేరా బయోపిక్ చే

క్యూబా పోరాటయోధుడు చేగువేరా జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన చిత్రం చే - లాంగ్ లైవ్ ట్యాగ్ లైన్. క్యూబా తరువాత ప్రపంచంలోనే తొలిసారి భారతీయ చిత్ర పరిశ్రమలో రూపొందిన చేగువేరా బయోపిక్ ఇది. నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్ పై బీఆర్ సభావత్ నాయక్ టైటిల్ రోల్ పోషిస్తూ, దర్శకత్వం వహించారు. సూర్య, బాబు, దేవేంద్ర సంయుక్తంగా నిర్మించిన ఈ మూవీలో లావణ్య సమీరా, పూల సిద్దేశ్వర్, కార్తీక్ నూనె, వినోద్ , పసల ఉమా మహేశ్వర్ కీలకపాత్రలు పోషించారు. రవిశంకర్ సంగీతం అందించారు. సెన్సార్ పూర్తి చేసుకుని యు/ఎ సర్టిఫికెట్ సొంతం చేసుకున్న ఈ సినిమా వీరాంజనేయ పిక్చర్స్ సంస్థ ద్వారా 100 కు పైగా థియేటర్ లలో విడుదలకు సిద్ధమైంది. చే మూవీ ఫస్ట్ లుక్ రిలీజ్ చేసిన చేగువేరా కూతురు డాక్టర్ అలైదా గువేరా ఈమూవీ ట్రైలర్, టీజర్ను చూసి చిత్రయూనిట్ను అభినందించారు.. సినిమా విడుదల సందర్భంగా హీరో, దర్శకుడు బిఆర్ సభావత్ నాయక్ మాట్లాడుతూ.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారు ఆరాధించే విప్లవ వీరుడు , యువత స్ఫూర్తిదాయకుడు చేగువేరా జీవిత చరిత్రను సినిమాగా తెరకెక్కించడం చాలా గర్వంగా ఫీల్ అవుతున్నాము.. ఆయన చేసిన పోరాటాలను, త్యాగాలను ఈ చిత్రంలో తీశాము. అప్పటి పరిస్థితులకు అద్దం పట్టే విధంగా చాలా జాగ్రత్తలు తీసుకుని, ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమా ను రూపోందించాం. ఈ మూవీ పోస్టర్ను స్వయంగా చేగువేరా కూతురు డా.అలైదా గువేరా విడుదల చేయడం గర్వంగా, సంతోషంగా ఉంది. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్ కు విశేష స్పందన వస్తుండటం చాలా ఆనందం కల్గిస్తుంది అని అన్నారు. ప్రమోషన్లో భాగంగా కాలేజ్ లకు వెళ్లినప్పుడు యువతను నుంచి మంచి స్పందన వస్తుండటం చూసి సినిమాపై మరింత నమ్మకం పెరిగిందన్నారు. వీరాంజనేయ పిక్చర్స్ సంస్థ ద్వారా 100కు పైగా థియేటర్ లలో డిసెంబర్ 15 న రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు..



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-